RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 34, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 05 - మే - 2026 , వెల రూ.5/-

# వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు



- తేడా వస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరిక!
- ఇరాన్ 'శాంతి' ప్రతిపాదనలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..
- ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

# దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు



- దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు.
- హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మిగతా 2లో

### దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి
# ఆ పార్టీ కనుమరుగవుతోంది

దేశంలో కాంగ్రెస్ పని ఖతమైంది.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
కాంగ్రెస్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదన్న బండి సంజయ్
కీలక బిల్లులను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య
ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు కాలం చెల్లింది: బండి సంజయ్
ఎన్నికల ఫలితాలు రేవంత్, స్టాలిన్ కు చెంపపెట్టు అన్న బండి సంజయ్
రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా
పీఎంజే జ్యువెలరీ దుకాణంలో కాల్పుల ఘటనను ఖండించిన కేంద్ర మంత్రి



ఐదు రాష్ట్రాల్లో వెలువడుతున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని, ప్రజలు కాంగ్రెస్‌ను పూర్తిగా తిరస్కరించారని అన్నారు. దేశ రాజకీయ ముఖచిత్రం నుంచి హస్తం పార్టీ కనుమరుగవుతోందని, ఆ పార్టీ మళ్లీ అధికార పీఠం మిగతా 2లో

### జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు
# శాశ్వత పరిష్కారం

**ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే : సీఎం రేవంత్ రెడ్డి**
**ఒక రోజు విప్ లకు అందుబాటులో ఉంటా**
**ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోండి**

- మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు
- సోమవారం జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి సమస్యను వివరించారు.
- వారి సమస్యలు విన్న అనంతరం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ నెల 15 వరకు పూర్తి స్థాయి నివేదిక కావాలని ఆదేశించారు.
- మే 15 తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు ఏలాంటి పరిష్కారం చూపాలి త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డులపై అఖిలపక్ష సమావేశంలో అభిప్రాయాలు తీసుకోవాలని ఆదేశించారు.



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సోమవారం జవహర్ నగర్ డంపింగ్ జేఏసీ సభ్యులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

# సీఎం రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే కక్ష




- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే ఎందుకు కక్ష అని, రాజ్యాంగ నిబంధనలు పాటించడం నీ బాధ్యత కదా, విద్యా,వైద్యం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కు అని బీఆర్ఎస్‌ప్రధాన కార్యదర్శి టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.
- ఆర్థిక వెనకబాటు తనంలో ఉన్న విద్యార్థులకు అండగా ఉండేందుకు ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారని దాని ఎందుకు కొనసాగించడం లేదని నిలదీశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిరుపేద వర్గాలు అంటే ఎందుకు కక్ష అని, మిగతా 2లో




# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు**

తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా..2లో

# కవిత నన్ను రూ.10 కోట్లు అడిగింది



- కల్వకుంట్ల కవిత పెట్టిన పార్టీ వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వ్యాఖ్యానించారు.
- ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన, సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. మిగతా 2లో

# విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం గెజిట్..

## చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు

- విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై గెజిట్ విడుదల
- ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందన్న సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- 2026 జూన్ 1 నుంచి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆశాభావం




వివరాలు 2లో..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ

## వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న వియం బంజారా పోలీసులు

: కల్లూరు ఏసీపీ



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకొని అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ ధనార్జనే లక్ష్యంగా వ్యవస్థీకృత నేరాలు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గత నెల 25 న వియం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బంది కలిసి వియం బంజర రింగ్ సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరువూరు వైపు నుండి వస్తున్న ఒక టిప్పర్ లారీ నెంబర్ ఏపీ 39 డబ్లూబి 0396 ను గమనించి తనఖీ చేసి ఇసుకలోడును గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా మూలాలపై దృష్టి పెట్టి పరారీలో వున్న అసలైన నిందుతులను మంగళవారం పట్టుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఇదే లారీపై నిందుతులపై గతంలో వియం బంజర పోలీస్ స్టేషన్లో 203/2025 యు - ఎస్ 318(4) బిఎన్ఎస్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. నిందుతులు ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాకు చెందిన పసుపులేటి పవన్ కుమార్ 27 సం.లు, (టిప్పర్ డ్రైవర్) వెల్లంకి త్రినాథ రామకృష్ణ 50సం.లు,(టిప్పర్ ఓనర్), అబ్బూరి రఘు 33 సం.లు, (మధ్యవర్తి) ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కల్లూరు డివిజన్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి అక్రమ రవాణాకి ఆస్కారం లేదని పోలీస్ తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. ధనార్ధన లక్ష్యంగా ఇలాంటి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ అన్నారు.

## రికార్డులగాయకుడు వెంకట్ కుమార్

- దీర్ఘ గానాలాపనతో 2 ప్రపంచ,1 జాతీయ రికార్డ్



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: గాన గంధర్వ కల్చరల్ అసోసియేషన్ సీజన్-1లో భాగంగా గాయకులు వెంకట్ కుమార్ నిర్విరామ గానాలాపన చేసి మూడు రికార్డులు సొంతం చేసుకున్నారు.ఇటీవలి హైదరాబాద్ చిక్కడపల్లిలో గల త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక సాక్షిగా 12 గంటలపాటు దీర్ఘ గానార్చన చేశారు. నిరవధికంగా 120 సినిమా పాటలు పాడి ఈ రికార్డులు ఆయన సాధించారు. పలువురు గాయనీమణులతో కలిసి యుగళ గీతాలను ఆలపించడంతోపాటు పద్దు వెంకట్,బాజీ వంటి గాయకులతో ద్విగళ గీతాలను పాడి మెప్పించారు.వెంకట్ కుమార్ జన్మదిన సందర్భంగా గాన గంధర్వ కల్చరల్ అసోసియేషన్ పేరుతో తొలి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఆయన గాన ప్రదర్శనకు గాను వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ధృవీకరణ పత్రాన్ని జాతీయ ముఖ్య సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్ అందించగా గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం లో ఆయన పేరు నమోదైనట్టుగా తెలంగాణ ముఖ్య సమన్వయకర్త వంజా మాలతి నాయుడు ప్రకటించారు. దక్షిణ భారత సమన్వయకర్త బాజీ,ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త పద్దు వెంకట్ చేతులమీదుగా ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా ఎన్డీసిఏ జాతీయ రికార్డ్ సాధించినట్టుగా ప్రతినిధి నాగమణి ప్రకటించి ధృవీకరించారు. ఈ మూడు రికార్డులను తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనచారి సమక్షంలో వెంకట్ కుమార్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన పలు కళా సంస్థలు,కళాకారులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు గువ్వల గూడెంలో మంత్రి పొంగులేటి 'ప్రజా దర్బార్'

ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' బుధవారం గువ్వలగూడెంలో జరగనుంది. నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వలగూడెం క్లస్టర్ గ్రామాల ప్రజల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.- వేదిక గువ్వలగూడెంలోని రామాలయం ఎదురుగా ఉన్న మైదానంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మంత్రి స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు.- హాజరుకావాల్సిన గ్రామాలు గువ్వలగూడెం క్లస్టర్ పరిధిలోని గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్లగూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.- అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కారం ప్రధానంగా భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ జ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ అవకాశాన్ని క్లస్టర్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ముస్తాఫానగర్ నకు చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితుడైన బండారు సైదయ్య కు సంవత్సరం జైలు శిక్ష తో పాటు ఫిర్యాదికి నష్టపరిహారం కింద చెక్ ఎమౌంట్ ను చెల్లించాలని ఖమ్మం మొదటి అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి బిక్కం రజని సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు.. ముస్తాఫా నగర్ కు చెందిన ఫిర్యాది రెడ్డి మళ్ళ గోపిరెడ్డి వద్ద నిందితుడు 15 ఏప్రిల్ 2015 నాడు ఫిర్యాది వద్ద నిందితుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం 6 లక్షల రూపాయల ను అప్పుగా తీసుకుని అదేరోజు ప్రామిసరీ నోటు రాసిచ్చాడు. ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించాలని వత్తిడి చేయగా6 సెప్టెంబర్ 2016 నాడు 8 లక్షల రూపాయలకు చెక్కు జారీ చేశాడు. అట్టి చెక్కు ను ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరైపడా నగదు లేనందున తిరస్కరణకు గురైనాయి. ఫిర్యాది తన న్యాయవాది అయిన చింతల వెంకట్ ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షులను విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.

## ఉపేందర్, పాషా లను అభినందించిన నేతలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ర సలహాలు సూచనల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం పాలకవర్గ సభ్యులు ఇద్దరు వ్యక్తులు జన్మదిన సందర్భంగా గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ పాషాకి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ఘనంగా ఇద్దరికీ ఘనంగా శాలవతో సత్కారం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు ఉపేంద్ర, వైస్ ప్రెసిడెంట్ పాషా ఇద్దరు జన్మదిన సందర్భంగా పెద్ద మనసుతో మూడు అనాధాశ్రమాలకి ఐదు క్వింటాలు రైస్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ భద్రం, మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, ట్రెజరర్ సైదులు, సెక్రటరీ జానీ, జాయింట్ సెక్రెటరీ నరసింహారావు, హనుమంతు, రామ్మూర్తి, మాజీ ట్రెజరర్ నవీన్, ఈసీ మెంబర్స్ వడ్లకొండ శీను, వెంకటేష్, శ్రీకాంత్, ఫయాజ్ , అంజి, దిలీప్, దుర్గారావు, వీరబాబు, రాంబాబు, జి రమేష్, అన్వర్ పాషా, కార్తీక్, రమేష్ బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ం

## దేశమంతా మోదీ వైపే-కమ్యూనిస్టులకు కాలం చెల్లింది

- రైతుల జీవితాలతో కాంగ్రెస్ రాజకీయాలు
- మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సభను విజయవంతం చేయాలి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లిందని, ఖమ్మం జిల్లాలో కూడా ఎర్ర జెండాను తరిమికొట్టి కాకతీయ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయాలని బీజేపీ జాతీయ నాయకులు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం నగరంలో పర్యటించిన ఆయన రాష్ట్రంలో 'ఫసల్ బీమా' పథకాన్ని అంగీకరించకుండా రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ నగరంలో ఆయన స్వయంగా వాల్ పెయింటింగ్ వేశారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయాలపై, అలాగే రైతాంగ సమస్యలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజల తీర్పు అభివృద్ధి, విశ్వాసం, మంచి పరిపాలన వైపే ఉంటోందని ఆయన స్పష్టం చేశారు. అహంకారంతో, కుటుంబ పాలనతో, వ్యక్తి ఆరాధనతో దేశాన్ని పక్కనపెట్టి కేవలం తమ కుటుంబాలు మాత్రమే బాగుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రతి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతున్నారని పశ్చిమ బెంగాల్ నుంచి తమిళనాడు వరకు జరుగుతున్న పరిణామాలు వివరిస్తున్నాయన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు 'ఇండియా' కూటమి పేరుతో కపట నాటకాలు ఆడుతున్నాయని, ఆ రెండు పార్టీలు కలిసికట్టుగా ఉన్నట్లు నటిస్తున్నప్పటికీ కేరళ రాష్ట్రానికి వచ్చేసరికి ఒకరిపై ఒకరు పోరాడుకుంటూ తమ మధ్య ఎలాంటి ఐక్యత లేదని నిరూపించుకున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరిస్తున్నారని, గుజరాత్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో మోదీ నాయకత్వంలో బీజేపీ సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ప్రధాని మోదీ ప్రతీ రాష్ట్రాన్ని సమానంగా చూస్తూ కక్షసాధింపు చర్యలకు తావులేకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న తీరును రఘునందన్ రావు తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల్లో సుమారు 200 ఎకరాల వరి పంట బూడిదపాలై రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గనక రాష్ట్రంలో అమలులో ఉండి ఉంటే ఖమ్మం రైతులకు ఎంతో మేలు జరిగి ఉండేదని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ పథకాన్ని అంగీకరించకపోవడం వల్లనే రైతులకు నష్టపరిహారం అందక ఈ దుస్థితి దాపురించిందని విమర్శించారు. రైతుల జీవితాలతో, రాష్ట్ర అభివృద్ధితో రాజకీయాలు చేయవద్దని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. రైతులను గౌరవించిన చోటనే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 1980లో దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు ఎంపీలు గెలిచినప్పుడు అందులో ఒకరు తెలంగాణలోని హనుమకొండ గడ్డ మీద నుంచి గెలిచిన విషయాన్ని, ఆనాటి పోరాట స్ఫూర్తిని ఆయన గుర్తు చేశారు. అంగ, వంగ, కళింగ దేశాలను గెలుచుకున్న తర్వాత ఇక మిగిలింది కాకతీయ సామ్రాజ్యమేనని, ఈ గడ్డపై కూడా కచ్చితంగా కాషాయ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడా కనిపించని ఎర్ర జెండా ఖమ్మం జిల్లాలో కూడా కనిపించవద్దని, దేశ ప్రజలు వదిలించుకున్న వామపక్షాలను ఖమ్మం ప్రజలు కూడా వదిలించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మార్పు కోసం, ఖమ్మం జిల్లా బాగు కోసం కమలం గుర్తుకు ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని రఘునందన్ రావు ప్రజలను కోరారు. ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో సాయంత్రం జరిగే ప్రధాని మోదీ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వరరావు, మందడం సుబ్బారావు, రుద్ర ప్రదీప్, నాయుడు రాఘవరావు, అల్లిక అంజయ్య, సైదేశ్వర రావు, బోయల వెంకట్, మంద సరస్వతి,బండారు నరేష్, ఆర్ వి ఎస్ యాదవ్, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ, శ్రీరామనేని మణి, మార్తి వీరభద్ర ప్రసాద్, దార్ల మల్లేశ్వరి, గుత్తా వంశీ , రీగన్, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ- మోదీ సభతోనే సమరశంఖం

### ఏ ఫార్ములాతో ముందుకి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో బీజేపీ బలోపేతానికి మోదీ సభతోనే సమరశంఖం పూరించబోతుంది. జెన్ జీ లక్ష్యంగా అభివృద్దే మంత్రంగా బీజేపీ తెలంగాణలో పాతుకుపోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా తెలంగాణ అభివృద్ధికి భారీగా వరాలను ప్రకటించనున్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు రూ. 8,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందనే స్పష్టమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.తెలంగాణలో పట్టు కోసం పార్టీబలోపేతం కోసం మోదీ చరిష్మానే ప్రధాన అస్త్రంగా మార్చుకోవలని బీజేపీ భావిస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో వచ్చిన అనూహ్య ఫలితాలు, పెరిగిన ఓటు బ్యాంకును ఆసరాగా చేసుకుని మోదీ సభ ద్వారా రాష్ట్ర కేడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నారు. కేవలం భావోద్వేగ అంశాలే కాకుండా, కేంద్ర పథకాల లబ్ధిదారులను ఓటు బ్యాంకుగా మార్చుకునేలా ప్రధాని ప్రసంగం ఉండబోతోంది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ బలహీనపడిన బీఆర్ఎస్ మధ్య ఉన్న ఖాళీని భర్తీ చేయాలని చూస్తోంది. ప్రధాని మోదీ త్వరలో తెలంగాణలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను ఎన్నికల ప్రచారానికి మలుపుగా మార్చుకోవాలని ప్లాన్ చేస్తోంది. బీజేపీ 'విజయ్' ఫార్ములా తమిళనాడులో విజయ్ టీవీకే పార్టీ 'జెన్ జీ' యువతను ఆకట్టుకుని ఎలాగైతే ప్రభంజనం సృష్టించిందో, అదే తరహాలో తెలంగాణలోనూ 'యూత్ అండ్ డెవలప్మెంట్' ఫార్ములాను బీజేపీ అమలు చేయనుంది.

**- కింది స్థాయి నుంచి బలోపేతం**

ప్రతి పోలింగ్ బూత్లో 'డిజిటల్ వాలంటీర్లను' నియమించి, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ వ్యతిరేకతను పకడ్బందీగా ప్రజల్లోకి తీసుకెళ్లడం.

**- సంక్షేమం ం వికాసం**

అటు హిందుత్వ ఎజెండాను కొనసాగిస్తూనే, ఇటు మౌలిక సదుపాయాల కల్పన, నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా పోరాడటం.

**- బహుజన సమీకరణం**

బీసీ అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తూ, సామాజిక న్యాయం ద్వారా ఓటర్లను ఆకట్టుకోవడం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలతో పాటు, రాబోయే స్థానిక సంస్థల (పరిషత్) మరియు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడమే ఈ పర్యటన యొక్క అంతిమ లక్ష్యం.

## జాప్యం లేకుండా అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేయండి

ఖమ్మం కలెక్టర్ టి.ఎస్. దివాకరకు డబ్ల్యూజేఐ విజ్ఞప్తి

- కొంత ఆలస్యమైనా అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొత్త అక్రిడేషన్ల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరను కోరారు. మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కలెక్టర్ ను కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు తదితరులు గత కొన్నేళ్లుగా కొత్త అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులు నిరాశ చెందకుండా కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. డబ్ల్యూజేఐ ప్రతినిధుల విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ టి.ఎస్. దివాకర, రెండు రోజులు ఆలస్యమైనా ప్రశాంతంగా అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## చిన్న అవకాశమే పెద్ద మార్పుకు నాంది అవుతుంది

: మేయర్ పునుకొల్లు నీరజ

- పట్టణ సమీక్ష యవతలకు పెట్రోల్ బంక్ ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో నూతన బస్టాండ్ పక్కన మెప్మా ఆధ్వర్యంలో పట్టణ సమీక్ష యవతలకు నూతనంగా మంజూరైన పెట్రోల్ బంక్ ను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ పేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇలాంటి ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో వ్యార్ప్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ అయిపోయిన వారికి సర్టిఫికెట్లను మేయర్ కమీషనర్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అభిషేక్ అగస్త్య, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ నళిని పద్మావతి, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, మెప్మా సిబ్బంది, శిల్ప , ఇండియన్ ఆయిల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాండ నాయకుని మహా కుంభాభిషేకానికి తరలిరండి

- మహా కుంభాభిషేకానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం
- శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చే ప్రాణ ప్రతిష్ట మహాకుంభాభిషేక కార్యక్రమం- ఎం ల్ ఏ జారే ఆదినారాయణ దంపతుల పరివేక్షణలో మహా కుంభాభిషేక కార్యక్రమం



అన్నపురెడ్డిపల్లి, నేటి శుభోదయ ::: అన్నపురెడ్డిపల్లి మండలంలోని గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు మహా కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 1, 2026 శుక్రవారం నుంచి మే 6, 2026 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించబడుతున్న ఈ పవిత్ర కార్యక్రమాలు ఆధ్యాత్మిక గురువులచే భక్తి భావంతో క్రతువులు సాగుతున్నాయి.ఈ మహోత్సవాల్లో ముఖ్య ఘట్టంగా మే 6, 2026 బుధవారం ఉదయం 9 గంటల 43 నిమిషాలకు ప్రముఖ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి కరములచే మహా కుంభ ప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమాన్ని దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశముంది.మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తులసి దళములతో సహస్రనామార్చన, సహస్ర కొంకలతో అభిషేకాలు, మల్లెలతో సహస్రనామార్చన వంటి వైభవోపేతమైన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతున్నాయి. ఇప్పటికే అన్నపురెడ్డిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఇటువంటి మహత్తర భక్తి కార్యక్రమానికి నాంది పలికిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు. కేఏబి ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ హైదరాబాద్ చైర్మన్ కల్లోజి వెంకటేశ్వర్లు స్వయంగా ఏర్పాట్లను చేయిస్తూ మహా కుంభాభిషేక కమిటీ పర్యవేక్షణలో అన్ని పనులను పూర్తి చేయడం జరిగింది.దేవస్థానం పరిసరాల్లో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసావని పరిసర పట్టణాల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు పాకాల వెంకటరమణ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని కోరారు.ఈ మహా కుంభాభిషేక మహోత్సవం అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పటిష్టం చేస్తూ, భక్తి శ్రద్ధలను పెంపొందించే కార్యక్రమంగా నిలుస్తోందని. ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి ఆశీస్సులను పొందాలని గ్రామ సర్పంచ్ లాకావతు లక్ష్మి తెలియ జేశారు.





# సక్సెస్ గా సెప్టిక్ షాక్తో మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ , అక్యుట్ కిడ్నీ ఇంజరీ కేసు

### విజయవంతంగా నిర్వహించిన మలక్ పేట యశోదా ఆసుపత్రిలో వైద్యబృందం




ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య నిపుణులచే వైద్యం అందించడంలో మలక్ పేట యశోద హాస్పిటల్స్ వైద్యులు విజయ వంతం అయ్యారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూత్రపిండ వ్యాధుల వైద్యనిపుణులు మలక్ పేట యశోదా హాస్పిటల్ డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం జిల్లాకు చెందిన కోతపల్లి మంగమ్మ (51 సంవత్సరాలు ), డయాబెటిక్, హైపర్టెన్షన్ ఉన్న రోగి , తీవ్రమైన స్థితిలో ఆస్పత్రిలో చేరారు . ఆమెకు కమ్యూనిటీ అక్వైర్డ్ న్యూమోనియా (సిఏపి) తో పాటు సెప్టిక్ షాక్, మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ (ఎం ఓడిఎస్) ఉన్నట్లు నిర్ధారణ అయింది . కాళ్లలో వాపు , తీవ్ర శ్వాస ఇబ్బంది , మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో వచ్చారు . ఇది కిడ్నీ పనితీరు అకస్మికంగా దెబ్బతిన్నట్లు సూచించింది . అక్యుట్ కిడ్నీ ఇంజరి అనేది తీవ్రమైన, ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధి . ఇది ఎక్కువగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు , ముఖ్యంగా సెప్సిస్లో కలిసి కనిపిస్తుంది . ఇన్ఫెక్షన్ సెప్టిక్ షాక్ గా మారితే , మల్టీ ఆర్ధన్ డిస్ఫంక్షన్ సిండ్రోమ్ (ఎం ఓడిఎస్) ఏర్పడి కిడ్నీలు సహా ముఖ్య అవయవాలపై ప్రభావం చూపుతుంది . ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఇది నియంత్రించవచ్చు . అలస్యమైతే అవయవ వైఫల్యం పెరిగి , డయాలిసిసిపై ఆధారపడే పరిస్థితి లేదా మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది . డెసిల్ రిప్లేస్ మెంట్ థెరపీసిఆర్ఆర్ టి (ఓఎక్స్ డిఈఎల్ఎస్ ఫిల్టర్) నిర్వహించి , అనంతరం 2 సార్లు ఎస్ ఎల్ఈడి డయాలిసిస్ చేసాం . శ్వాస సంబంధిత చికిత్స ఊపిరితిత్తుల చుట్టూ చేరిన నీరు (పిఎల్ఈఎస్ఈఎంఏఎల్ ఏఐఈఎన్), నిమోనియా ఇన్ఫెక్షను శక్తివంతమైన యాంటీబయోటిక్స్ ద్వారా అదుపులోకి వచ్చింది . గుండె పనితీరు పర్యవేక్షణ అక్యూట్ డీ కంపెన్సేటెడ్ హార్ట్ ఫెయిల్యూర్ (ఏడి హెచ్ పి) కు చికిత్స అందించాం . సంక్లిష్ట లక్షణాల నియంత్రణ మూత్రంలో రక్తం పడటం , హిమాచూరియా , హీమోప్టైసిస్ వంటి క్లిష్టమైన సమస్యలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స చేసి నయం చేశామని పేర్కొన్నారు . ఈ కేసులో మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నెఫ్రాలజీ సేవలు, ఖచ్చితమైన నిర్ధారణ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది . దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో పాటు ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితులను కూడా విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఆసుపత్రి చాటిచెప్పిందని అత్యాధునిక డయాలసిస్ సదుపాయాలు , నిపుణులైన వైద్య బృందం ఈ విజయానికి కీలకంగా నిలిచాయి అని పేర్కొన్నారు .

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం

### – ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో రైతు అవగాహన సదస్సులు ఘనంగా నిర్వహించారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యం, ఆదాయ వృద్ధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి.రఘునాధపాలెం రైతు వేదిక నందు అవగాహన సదస్సుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.సదస్సుల్లో ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు విస్తరణ, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, అలాగే వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సాంప్రదాయక పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభదాయకమైన పంటలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం సాధ్యమవుతుందని, అంతర పంటల ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా రఘునాధపాలెం లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య హాజరై వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని వాతావరణ, నేల పరిస్థితులు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని, రైతులు పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేసి లాభాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ మద్దతును వినియోగించు కోవాలని సూచించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే ఉద్యాన పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయిల్ పామ్ వంటి పంటలు ఒకసారి నాటిన తరువాత 30 నుండి 40 సంవత్సరాల వరకు స్థిరమైన దిగుబడిని ఇస్తాయని, ఇది రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుందని వివరించారు. అలాగే ఆధునిక సాగు సాంకేతికతలు, డ్రిప్ సించాయన విధానాలు, సమర్థవంతమైన పంట నిర్వహణ పద్ధతులపై రైతులకు వివరంగా తెలియజేశారు.ఉద్యాన అధికారి జి. నగేష్ మాట్లాడుతూ సాంప్రదాయక పంటలపై ఆధారపడటం వల్ల రైతుల ఆదాయం పరిమితమవుతోందని, కాబట్టి ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు దినుసులు, నూనె గింజల పంటల సాగు వైపు రైతులను మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పంటలు మార్కెట్లో మంచి డిమాండ్ కలిగి ఉండటంతో పాటు అధిక లాభాలను అందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యాన శాఖ క్షేత్ర సిబ్బంది, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు, వారి సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు.



# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

### : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
### ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి– త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం– డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పైప్లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటాయని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్హెచ్ఓలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం


### – ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సులు



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో రైతు అవగాహన సదస్సులు ఘనంగా నిర్వహించారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యం ఆదాయ వృద్ధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి.తిరుమలాయపాలెంలో ప్రత్యేక అవగాహన సదస్సుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సదస్సుల్లో ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు విస్తరణ, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం, అలాగే వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సాంప్రదాయక పంటలకు ప్రత్యామ్నాయంగా అధిక లాభదాయకమైన పంటలపై రైతులకు మార్గనిర్దేశం చేశారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం సాధ్యమవుతుందని, అంతర పంటల ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని అధికారులు వివరించారు.ఈ సదస్సుకు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ హాజరై వారు మాట్లాడుతూ సాంప్రదాయక పంటలపై ఆధారపడటం వల్ల రైతుల ఆదాయం పరిమితమవుతోందని, కాబట్టి ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు దినుసులు, నూనె గింజల పంటల సాగు వైపు రైతులను మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పంటలు మార్కెట్లో మంచి డిమాండ్ కలిగి ఉండటంతో పాటు అధిక లాభాలను అందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. జమునా రాణి హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుతూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే ఉద్యాన పంటలపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆయిల్ పామ్ వంటి పంటలు ఒకసారి నాటిన తరువాత 30 నుండి 40 సంవత్సరాల వరకు స్థిరమైన దిగుబడిని ఇస్తాయని, ఇది రైతుల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుందని వివరించారు. అలాగే ఆధునిక సాగు సాంకేతికతలు, డ్రిప్ సించాయన విధానాలు, సమర్థవంతమైన పంట నిర్వహణ పద్ధతులపై రైతులకు వివరంగా తెలియజేశారు.పాలేరు వ్యవసాయ సహాయ సంచలకులు హాజరై వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని వాతావరణ మరియు నేల పరిస్థితులు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని, రైతులు పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేసి లాభాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ మద్దతును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, మరియు ఈ సదస్సులు నిర్వహించిన ఉద్యాన అధికారి అపర్ణ, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యాన శాఖ క్షేత్ర సిబ్బంది, ఆయిల్ పామ్ కంపెనీ వైస్ ఛైర్మన్ చావా వేంకటేశ్వర రావు, ప్రతినిధులు లక్ష్మణ రావు, డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు, వారి సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు.

# పాలమూరు నుంచే తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితమ్మ తొలి అడుగు

### 8న రంగా రెడ్డి జిల్లా చౌదరిగూడెం వద్ద పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని అన్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు అని తెలియజేశారు.తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై "జనంబాట" కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

## నేడు కార్పొరేటర్ షేక్ మక్బూల్ అభినందన సభ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించి ప్రజల మన్ననలు పొందిన 23వ డివిజన్ కార్పొరేటర్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేటర్ గా పదవీకాలం ముగియనున్న సందర్భంగా ఆయనకు స్థానికులు ఘనంగా అభినందన సభ నిర్వహించనున్నారు.ఈనెల 6వ తేదీ బుధవారం శాంతినగర్ కమ్యూనిటీ హాల్ లో ఈ అభినందన సభను ఏర్పాటు చేశారు. 23వ డివిజన్ కార్పొరేటర్గా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా ప్రజలకు విశేష సేవలందించిన షేక్ మగ్బూల్ సేవలను స్మరించుకుంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సమాజమే తన కుటుంబమని భావించి సేవలందించిన ఆయనకు గౌరవార్థం ఈ సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, డివిజన్ కార్యకర్తలు, బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. పదవి కాలం ముగిసినప్పటికీ కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ ప్రభంజనం


### టాపర్లకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




( నేటి శుభోదయ మహేశ్వరం మే 05:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీ విద్యా వికాస్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మహేశ్వరం మండలంలోని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ కి మంచి పేరు తెచ్చినందుకు అభినందిస్తూ.. శాలువాతో విద్యార్థిని విద్యార్థులకు సత్కరించి బొక్టటను అందజేయడం జరిగింది స్కూల్ యజమాన్యం సైతం విద్యార్థుల పట్ల మంచి శ్రద్ధ వహించి మండలంలోని టాపర్లుగా నిలిచే విధంగా ప్రయత్నం చేసినందుకుగాను యజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఎండి. బుసుర 570 మార్కులు, మంచె నికిత 545 మార్కులు యాదగిరి శ్వేత 530 మార్కులు మరో ముగ్గురు విద్యార్థులు 529, మార్కులు 513, 510, మార్కులు సాధించారు మిగతా విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో పాస్ కావడంతో పాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచె రాఘవేందర్ మాట్లాడుతూ మొదటి సంవత్సరంలోనే 100% ఫలితాలతో పాటు మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు మరియు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ బండారి లింగం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి దశరథ, కుండే కుమార్, వార్డు సభ్యులు మరియు మాజీ వార్డు సభ్యులు నాయకులు యువకులు, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## బోనకల్లో హిందూ శక్తి ప్రదర్శన ఘనంగా హిందూ సమ్మేళనం

### హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగాలి



–డా, జి. వీరభద్రం గురువుబోనకల్ :: బోనకల్ గ్రామంలో హిందూ ఐక్యతకు ప్రతీకగా హిందూ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హిందువులు హాజరై, గ్రామంలో భక్తి వాతావరణాన్ని సృష్టించారు.సమ్మేళనంలో పాల్గొన్న భక్తులు హిందూ ధర్మం, సంస్కృతి పరిరక్షణపై ఉత్సాహంగా ప్రసంగించి, ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా కొనసాగి, హాజరైన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ జీ. వీరభద్రం గురువు హిందూ సమాజం ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ, యువత బాధ్యతలపై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. హిందువులు కలిసికట్టుగా ముందుకు సాగితే సమాజంలో మరింత బలం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్య వక్తగా పాల్గొన్న ఫణిభట్ల రాజేశ్వర శాస్త్రి రామాయణం మరియు మహాభారతంలోని మహత్తర సందేశాలను విశదీకరిస్తూ, ధర్మం, న్యాయం, కర్తవ్యబోధపై సమగ్రంగా వివరించారు. ఆయన ప్రసంగం శ్రోతలను ఆలోచింపజేసి ఆధ్యాత్మిక చైతన్యాన్ని రేకెత్తించింది.మహిళ వక్తగా పాల్గొన్న వాణి మహిళల మాతృశక్తి, సమాజ నిర్మాణంలో వారి పాత్ర, సంస్కృతి పరిరక్షణలో మహిళల ప్రాధాన్యతపై హృద్యంగా వివరించారు. ఆమె ప్రసంగం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సభకు శాస్త్రి, ఉప సర్పంచ్ బానోతు కొండ సభాధ్యక్షులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యంగా ఉండి సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అల్పాహార విందును ఏర్పాటు చేయడం విశేషం. గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ హిందూ సమ్మేళనం బోనకల్ గ్రామంలో ఐక్యత, భక్తి, సంస్కృతి పట్ల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.



# కొనుగోలు కేంద్రాలు లేక రైతుల ఆవేదన ఉధృతం

**మొక్కజొన్నను వెంటనే కొనాలని రహదారిపై ధర్నా**

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతుల తీవ్ర ఆగ్రహం**



రాథోడ్, బోనకల్ , ::మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు రహదారిపై ధర్నాకు దిగారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు పంటను అమ్ముకునే అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది విస్తారంగా మొక్కజొన్న పంట పండించినప్పటికీ, సరైన ధర లేకపోవడం, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల పంటను నిల్వ ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు.ఈ నేపథ్యంలో రైతులు సమూహంగా చేరి రహదారిపై ధర్నా నిర్వహించారు. చేతుల్లో పంట బస్తాలు పట్టుకుని తమ సమస్యలను తెలియజేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కనీస మద్దతు ధరపై పంట కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు హెచ్చరించారు---ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ ధర్నాతో రహదారిపై కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది.స్థానికులు, రైతు సంఘాల నాయకులు కూడా రైతులకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.



# పదవ తరగతి విద్యార్థినికి సన్మానం



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన ఏఐవైఎఫ్ జనరల్ సెక్రటరీ బుద్ధి రాధాకృష్ణ - రాజేశ్వరి దంపతుల పెద్ద కుమార్తె బుద్ధి హాసిని పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి 574 మార్కులు సాధించింది.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో హాసినిని సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు, 29వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ వెంపటి ఉమా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, గణపరపు వీరన్న, వెంపటి వెంకన్న, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం చౌరస్తాలో బీజేపీ విజయోత్సవ ఘనంగా వేడుకలు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 05:)మహేశ్వరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాల్లో పార్టీ సాధించిన అఖండ విజయాన్ని పురస్కరించుకుని మహేశ్వరం చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాదరి జంగయ్య యాదవ్,ఎం.సుదర్శన్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కుండే వెంకటేష్,జిల్లా కార్యదర్శి ఎ.యాదయ్య గౌడ్,సుదర్శన్ యాదవ్,కుమార్ దేశ్యనాయక్,కాసాని వెంకటేష్,బుగ్గని శంకర్,కాసుల సురేష్,పాండు నాయక్,పంతు నాయక్,హన్మంతు నాయక్,పరమేష్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.మండల పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,పార్టీ సాధించిన విజయం దేశ ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## కేరళలో కాంగ్రెస్ నాయకత్వంలో యు డి ఎఫ్ కూటమి గెలుపు

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు**

**నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సంబురాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కేరళలో యు డి ఎఫ్ కూటమి విజయం సాధించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేరళలో యు డి ఎఫ్ కూటమి గెలుపు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ప్రచారం నిర్వహించి యు డి ఎఫ్ కూటమి విజయం కొరకు పనిచేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ, ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏ ఐ సి సి అగ్రనేత సోనియా గాంధీ లకు, కేరళ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొట్టే రాజశేఖర్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు,కిలారి వెంకటరమణ , నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వెంకటేశ్వర్లు, పంది రాజు గౌడ్, తలారి నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల రాష్ట్ర సెక్రటరీగా కంభంపాటి శారద బాధ్యతల స్వీకరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఇన్చార్జ్ సెక్రటరీగా ఖమ్మం జిల్లాకు చెందిన కంభంపాటి శారద మంగళవారం హైదరాబాదులో బాధ్యతలు స్వీకరించారు. గురుకులాల చరిత్రలోనే ఖమ్మం జిల్లాకు తొలిసారిగా ఈ అరుదైన గౌరవం లభించింది. ఖమ్మం జిల్లాలో గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా తొలుత ఉద్యోగంలో చేరిన శారద అంచలంచెలుగా ఎదిగి టిజిటి, పిజిటి, జేఎల్ గా, ప్రిన్సిపల్ గా ఎర్రుపాలెం, ములకలపల్లి, వైరా గురుకులాలలో బాధ్యతలు నిర్వహించి, అనంతరం డి సి ఓ గా, హైదరాబాద్ ఆర్ సి ఓ గా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కంభంపాటి శారద కు సాంఘిక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఎఫ్ఎసి సెక్రటరీగా నియమించడంతో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎటువంటి బాధ్యతలనైనా అంకితభావంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్న కంభంపాటి శారదకు గురుకుల రాష్ట్ర సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించడం పట్ల ఉమ్మడి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులు, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ రాద్ధాంతం: కేఎల్ఆర్

**రైతు ప్రభుత్వంలో అన్నదాతకు ఇబ్బంది రానివ్వం కెఎల్ఆర్**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బీఆర్ఎస్ కొనుగోళ్ల కేంద్రాల వద్ద రాజకీయం, రాద్ధాంతం చేస్తూ.... అన్నదాతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు.మహేశ్వరం, కందుకూరు మండలాల వ్యవసాయ అధికారులతో కిచ్చెన్న మాట్లాడారు. అకాల వర్షాలు వచ్చినా.. ప్రతీ గింజ కొనేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.అవసరమైతే కాంగ్రెస్ నాయకులు కూడా కొనుగోలు కేంద్రాల పరిశీలించి రైతులకు ఇబ్బందులు రాకుండా అండగా ఉండాలని సూచించారు. వేసవి తాపంతో అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా సహాయం చేయాలని చెప్పారు.రైతులకు ఏకకాలంలో రుణాలు మాఫీ చేశామని.. బోనస్ ఇస్తున్నా... సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బద్నం చేసే కుట్ర చేస్తున్నారని కేఎల్ఆర్ ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతు రుణాలను మాఫీ చేయలేదు... అన్నదాతలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏం మొఖం పెట్టుకుని కొనుగోలు కేంద్రాల వద్దకు వస్తున్నారని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

# సెప్టిక్ షాక్‌తో కిడ్నీ సమస్య

**– యశోద వైద్యుల అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయం నుంచి బయటపడిన రోగి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: సెప్టిక్ షాక్‌తో మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్, అక్యూట్ కిడ్నీ ఇంజరీతో బాధపడుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మలక్‌పేట్‌లో విజయవంతంగా చికిత్స అందించారు. కమ్యూనిటీ-అక్వైర్డ్ న్యూమోనియా (సిఏపి) కారణంగా పరిస్థితి విషమించి, శ్వాస ఇబ్బంది, కాళ్ల వాపు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో రోగి అత్యవసరంగా ఆసుపత్రిలో చేరారు.డా. చేతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల సమన్వయంతో రోగికి సమగ్ర చికిత్స అందించారు. అధునాతన డయాలిసిస్ విధానాలు అయిన సిఆర్ఆర్ టి (ఓఎక్స్ ఐఆర్ ఐఎస్ ఫిల్టర్‌తో) అనంతరం ఎస్ ఎల్ఈడి సెషన్లు నిర్వహించి, శరీరంలో చేరిన విషతుల్యాలను తొలగించారు. న్యూమోనియా మరియు ప్లూరల్ ఎఫ్యూషన్‌కు ప్రత్యేక యాంటీబయోటిక్స్, శ్వాస సహాయక చికిత్స అందించగా, హృదయ పనితీరును స్థిరపరచడానికి అవసరమైన చికిత్సలు కూడా చేశారు. సమయానికి చేపట్టిన చికిత్స, మల్టీ-డిసిప్లినరీ వైద్య బృందం సమన్వయం, ఆధునిక సాంకేతిక సదుపాయాల వల్ల రోగి ఆరోగ్యం మెరుగై ఎటువంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు. ఇలాంటి క్లిష్టమైన సెప్సిస్ కేసుల్లో త్వరితగతిన చికిత్స అందించడం ప్రాణాలను కాపాడడంలో కీలకమని వైద్యులు తెలిపారు. యశోద ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, అనుభవజ్ఞులైన వైద్యుల బృందం అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యుల బృందం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులకు విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర తెలిపారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు సురక్షితమైన వైద్యం అందించడంలో తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

## వెల్జాల్ చలివేంద్రం,మజ్జిగ పంపిణీ చేసిన విశ్రాంత బ్యాంక్ క్యాసియర్ రాధాపతి





నేటిశుభోదయ: తలకొండపల్లి: వేసవికాలం ప్రజల దాడి తీర్చడానికి మజ్జిగ పంపిణీ చేసిన విశ్రాంత బ్యాంక్ క్యాసియర్ రాధాపతి,రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వేసవి వేడిమిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఎస్బిఐ బ్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన చలివెంద్రంలో మజ్జిగ పంపిణీ చేసిన వెల్జాల్ విశ్రాంత ఎస్బిఐ బ్యాంక్ క్యాషియర్ రాదాపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని,తెలిపారు.చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేందర్ గౌడ్ (గట్టు)అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎం.ఏ.అజీజ్ నాయకులు ఆర్ భాస్కర్, కే శ్రీకాంత్ యాదవ్, పి. అభిలాష్ గౌడ్, టి .శేఖర్, రోహిత్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి జన్మదినం వికలాంగుడికి ట్రై సైకిల్ అందజేత, రక్తదానం




( నేటి శుభోదయ మహేశ్వరం మే 05:)మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కాలనీకి చెందిన వికలాంగుడు కచేరే సచిన్‌కు ట్రై సైకిల్ (బ్యాటరీ సైకిల్)ను మామిడిపల్లి మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్,కామేష్ రెడ్డి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా సేవా భావాన్ని చాటుతూ పలువురు అభినందనలు తెలిపారు.



## శాంతి భద్రతల పట్ల అప్రమత్తత అవసరం



ఖమ్మం, నేటి శుభోదయ ::: బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపు కోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బక్రీద్ ( ఈ ద్ - ఉ ల్ - అ ధా ) పండుగను పురస్కరించుకొని శాంతియుతంగా జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు,ఖురేసి ప్రతినిధులతో పోలీస్ యంత్రాంగం సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే, నిబంధనలకు లోబడి బలి ఇవ్వాలని సూచించారు.అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్-రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరి అని అన్నారు. ప్రార్థనా స్థలాలు, మసీదుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దని, అలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బలి ఇచ్చిన తర్వాత జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకోవాలని మత పెద్దలను కోరారు.ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు, కమాండ్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 కు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, మహేష్, సిఐ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# కోయత్తోర్ బాట ప్రతినిధులకు తెలంగాణా సారస్వత పరిషత్తు లో సన్మానం




చింతూరు, నేటి శుభోదయ ::: కోయత్తోర్ బాట ఆదివాసి బాలసాహిత్యంలో కొత్త పుంతలు తొక్కుతోంది తెలంగాణా సారస్వత పరిషత్తు( హైదరాబాద్) ఆధ్వర్యం లో కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం మే 4, 5 తేదీలలో పరిషత్తు ఆడిటోరియం లో జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల లో ఉన్న అనేక మంది బాల సాహితీ వేత్తలూ , బాల సాహితీ మిత్రులు పాల్గొని చర్చల లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సమ్మేళనంలో 4 ప్రధాన అంశాలు క్రోఢీకరించారు. ప్రారంభ సమావేశం తర్వాత బాల సాహిత్యం - వర్త మానం, భవిష్యత్తు అనే అంశం పై చర్చ జరిగింది. గిరిజన, ఆదివాసీ భాషలలో బాల సాహిత్యం అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు డా. అమ్మిన శ్రీనివాసరాజు అధ్యక్షత వహించగా సమావేశ కర్తగా పైడి మర్రి గిరిజ వ్యవహరించారు. రెండు రాష్ట్రాల నుండి పాల్గొన్న ప్రతినిధులు తమ అభిప్రాయాల నూ , తమ భాష లో బాలా సాహిత్యం లో వచ్చిన అభివృద్ధిని సదస్సుకు వివరించారు . కొలామి భాష పై ఆత్రం మోతీరాం వివరించారు . కోయ భాషలో వస్తున్న బాల సాహిత్యం పై కోయత్తోర్ బాట నుండి సదస్సు కు హాజరైన గంగదేవు యాదయ్య , తెల్లం కృష్ణయ్య ఇరువురు ప్రసంగించారు. గత 25 ఏళ్ల కాలం లో కోయ బాల సాహిత్యం లో జరిగిన విశేష కృషి నీ , అభివృద్ధినీ ఉదాహరణలతో సహా వివరించారు. మొదటి తరం రచయితలు తయారౌతున్న క్రమాన్ని యాదయ్య వివరించారు. ఇటీవలే విడుదలైన విజ్జ, గాలీ- గాలీ -- కుక్కు , అలిం -- బిలిం -- కోటై పుస్తకాలను సభికులకు పరిచయం చేస్తూ మొదటి తరం రచయితలు తయారు కావడాని కి గత 25 ఏళ్ళు గా కోయత్తోర్ బాట కృషిని వివరించారు. చదువు మధ్యలో మానివేసిన తానూ కోయత్తోర్ బాట లోనే 10 తరగతి చదువుకున్నానని , నాలాగే ఇంకా ఎంతో మంది చదువుకున్నారని , అనేక మంది రచయితలు గా ఎదుగుతున్నారని వివరిస్తూ రాసిన పాటలను తెల్లం కృష్ణయ్య వినిపించగా సభికులు ఆశ్చర్య చకితులైయ్యారు . ఈ క్రమం లో ఎదిగింది తానొక్కడినే కాదని ఇంకా 30 కి పైగా కోయ బాల సాహిత్యం రాసే కవులు ఉన్నారని సభికులకు తెలియ జేశారు. సభికులలో చాలా మందికి 'కోయ ' భాష అర్థం కానందున తానూ పాడిన పాటల అర్థాలు వివరించగా సభికులు చప్పట్లతో తమ ఆనందం , ఆమోదం తెలియ జేశారు. సదస్సు లో ప్రసంగించిన గంగాదేవు యాదయ్య , తెల్లం కృష్ణయ్య ఇరువురు నీ శాలువాలతో సత్కరించారు. కోయత్తోర్ బాట కృషినీ , కోయ భాషలో వారు సాధిస్తున్న ప్రగతినీ అనేక సీనియర్ రచయితలు ప్రశంసించారు. ఆకాశవాణి , ఆదిలాబాద్ డైరెక్టర్ గా పని చేసి గోండీ , కొలామీ భాషలకు ఎంతో ప్రాచుర్యం కల్పించిన సుమనస్పతి రెడ్డి కోయ భాషలో వస్తున్న అద్భుతమైన సాహిత్యాన్ని ఇతర ప్రాంతాలకూ విస్తరించాలని సూచించారు.కోయ భాష లో వస్తున్న ఈ స్ఫూర్తి దాయక మైన బాల సాహిత్యాన్ని ఇతర ఆదివాసీ భాషల వారికి పరిచయం చేయాలనీ , వీరి కార్య శాలల మోడల్ అందరికీ అందుబాటులోకి రావాలనీ , అందుకు సారస్వత పరిషత్తు సహకరిస్తుందనీ , తెలంగాణా సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా . జె. చెన్నయ్య పేర్కొన్నారు. ఈ బాల సాహిత్య సమ్మేళనం లో 90 మందికి పైగా బాల సాహితీ వేత్తలూ , బాల సాహితీ మిత్రులు పాల్గొనడం ఇటీవలి కాలం లో ఇదే మొదటి సారి అని కార్యక్రమ సమీక్ష నిర్వహించిన ప్రముఖ బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా పద్మభూషణ్ డా.కే.ఐ . వరప్రసాద్ రెడ్డి విచ్చేశారు , ప్రముఖ రచయిత ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించారు.



## తుమ్మలూరు గ్రామంలో
## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



(నేటిశుభోదయ మహేశ్వరం మే 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులు కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో..అధ్యక్షులు. కటికల శ్రీహరి ప్రధాన కార్యదర్శి. వొళవోజ్, సుభాష్,వార్డ్. సభ్యులు ఏనుగుల. కరుణాకర్,మండల్ ఏసీ సెల్.అధ్యక్షులు బుసగాళ్ల. జంగయ్య,మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజమోని శ్రీనివాస్, మాజీ. ఉప సర్పంచ్, తోకలి,దర్శన్ గౌడ్, పులిగిన్ల,గొవర్ధన్ చారీ, మాజీ వార్డ్ సభ్యులు. వొళవోజ్ అడివేయ్య..ఎస్ రాజు, ఏ సురేష్,ఎం రాజు, జె శేఖర్,వి.యోగి,ఏ శ్రీకాంత్,

## కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రూ.కోటి 30 లక్షలతో ఐమాక్స్ లైట్లు,**

**పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మే 05 :షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల నుండి రూ.80 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు,రూ.50 లక్షలతో కొత్తూరు మునిసిపాలిటీలో ఐమాక్స్ లైట్ల పనులకు చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మునిసిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొని పలు అభివృద్ధి పనులపై,మరియు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్,టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నిసా, కౌన్సిలర్స్ పి మాధవి గోపాల్,సి



చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,వి హేమ దేవేందర్ ముదిరాజ్,మాదారం నర్సింహా,బి ప్రసన్నలత యాదయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,చిల్కమర్రి నరసింహ,తిగాపూర్ ఆంజనేయులు,అంజి నాయక్,నరసింహ గౌడ్,సుమన్,మునిసిపల్ మేనేజర్లు,సీనియర్ అసిస్టెంట్ లు,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో
## మియాపూర్ లో చలివేంద్రం ప్రారంభం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :చలివేంద్రం ప్రారంభం, నిర్వహణ అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.వేసవికాలంలో దాహంతో అల్లాడిపోతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి జగదీశ్వర్ గౌడ్



ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు.ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, బి సి సంఘం ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరీ రాంచందర్ యాదవ్, ఆర్ కే సాయన్న, కంటేస్టెడ్ కార్పొరేటర్లు ఇలియాస్ షరీఫ్, బండారు మోహన్ ముదిరాజ్ , అట్టేపల్లి రాంప్రభు, రేపన్ బిక్షపతి, మహేందర్ ముదిరాజ్, గంగాధర్రావు , రాజన్, బి.ఎస్.ఎన్ కిషోర్, బి ఎస్ ఎన్ సాయి, మహ్మద్ ఖాజా, తాండ్ర రామచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, పూజారి గిరయ్య, గోల్కొండ తిమ్మరాజు, మోదిన గిరి, బాబు, పులి భీమయ్య, ముద్దంగుల గిరి, గోల్కొండ శేఖర్, సాంబయ్య, నరేష్, జెరిపేటి ఈశ్వర్, గుంజ నగేశ్ , మల్లికార్జున రావు, మారుతీ రావు, ఆకుల లక్ష్మణ్, మన్నే సురేష్ ముదిరాజ్, విజయేంద్రసింగ్, విజయ్ ముదిరాజ్, సత్యం, శంకర్ నాయక్, దుర్గేష్ మహిళా నాయకురాలు లు బ్లాక్ అధ్యక్షులు ఉయ్యారు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 :ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళిక -రైతు వారోత్సవంలో భాగంగా నేడు లింగారెడ్డిగూడ పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో డివిజన్ స్థాయిలో ఉద్యాన పంటల సాగు మరియు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ..ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పంటలకి ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వాలని ,సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . డివిజన్ ఉద్యాన అధికారి హిమబిందు గారు మాట్లాడుతూ గత సంవత్సరం అమలు చేసిన పథకాలను మరియు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంస్థ , ఉద్యాన విశ్వవిద్యాలయం, సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు వివిధ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు..వివిధ డ్రిప్ కంపెనీలు, కేతి ఫార్మ్స్ ,మన గ్రోమోర్ వారు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఏవోలు, ఏఈవోలు , హెచ్ వో లు రాజేష్ మరియు రుక్మిణి పాల్గొనడం జరిగింది..

## తమిళనాడులో రాజకీయ సంచలనం

**-- విజయ్ దళపతి ఘన విజయం**



(నేటి శుభోదయ మహేశ్వరం మే 5:)డాక్టర్ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,డాక్టర్ బాబు జగజీవన్ రావ్, పెరియార్ రామస్వామి,ఛత్రపతి సాహు మహారాజ్,నారాయణ గురువు ఆశీస్సులతో తమిళనాడు రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది.దశాబ్దాలుగా డీఎంకే,అన్నా డీఎంకే పార్టీలకే మద్దతు ఇస్తూ వచ్చిన ప్రజలు ఈసారి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని,బడుగు బలహీన వర్గాల నాయకుడు,పేదల బిడ్డగా గుర్తింపు పొందిన టీవీకే అధినేత విజయ్ దళపతికి ఘన విజయం అందించారు.ఈ విజయంపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ -- ఇది కేవలం ఒక నాయకుడి విజయం మాత్రమే కాకుండా,దేశవ్యాప్తంగా అణగారిన, దళిత,పీడిత వర్గాల రాజకీయ శక్తి పెరుగుదలకు నాంది అని పేర్కొన్నారు.ఎన్నో అవమానాలు,అడ్డంకులను అధిగమిస్తూ సామాజిక సేవలో ముందుండిన విజయ్ దళపతి విజయం,సమాన హక్కుల సాధనకు దారితీసే కీలక అడుగుగా అభివర్ణించారు.రావుగళ్ళ బాబు మాదిగఎం.ఎస్.పీ జిల్లా అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన
## బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్ ఆధ్వర్యంలో హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు మరియు క్యాష్ ప్రైజ్ ప్రధానం చేయడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు. క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని చేకూరస్తాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్ ను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించొటి కుమార్, శశిధర్, నవీన్, రాజు, హరినాథ్, విష్ణు, నరేందర్, రాఘవేందర్, అంజి, మహేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ కు టీఆర్ఎస్ కవిత రాక..!

**పాలమూరు నుంచే తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితమ్మ తొలి అడుగు**

**కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి**

**8న రంగా రెడ్డి జిల్లా చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 :తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవితమ్మ అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారని అబ్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని కవితమ్మ అదే రోజు సాయంత్రం పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు అని తెలియజేశారు.తెలంగాణ రాక్షన సేన (టీఆర్ఎస్) పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవితమ్మ స్పష్టం చేశారని అన్నారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా వారు ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై "జనంబాట" కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత్మ అడుగులు వేస్తున్నారని తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని పాండురంగా రెడ్డి అన్నారు.

## మే 10 పరేడ్ గ్రౌండ్స్‌లో
## జరిగే ప్రధాని మోదీ భారీ సభను విజయవంతం చేద్దాం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 05 :ఖాటేదాన్ డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మోదీజీ సభ ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ వెంకట్ రమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మోదీజీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు, తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రజల్లో బీజేపీపై విశ్వాసం మరింత పెరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. మోదీజీ సభకు ప్రజలు, యువత, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గోడ రాత కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా నాయకులు రావుల భాస్కర్ నవార్ మురళీధర్ రెడ్డి సంతు గౌడ్ శ్రీకాంత్ రెడ్డి బాబు రామారావు రాజు స్వామి. ఎల్వి రెడ్డి మధుసూదన్ రెడ్డి చింటూ రెడ్డి శంకర్ రెడ్డి రాంబాబు.మహిళా మోర్చా నాయకురాలు ఉడుత లక్ష్మి జయంతి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణైన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్

**-గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు**

**మరియు ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్**



నేటిశుభోదయ: తెలకొండపల్లి: తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ ,ఉపసర్పంచ్ దేరంగుల అనిత విజయ్ మరియు వార్డు సభ్యులు...ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉన్నతమైన ప్రతిభ కనబరిచిన గట్టు ఇప్పలపల్లి పాఠశాల విద్యార్థులు మరియు వారి గురువులైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య,రాములయ్య,లక్ష్మణ్,శ్రీనివాస్,చంద్రశేఖర్, క్రాంతి కుమార్ సార్ మరియు ప్రేమయ్య ఉపాధ్యాయులను గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అనిత విజయ్, గ్రామ వార్డు సభ్యులు మరియు ఏ ఏ పి సి చైర్మన్ ప్రేమలత ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులు పల్లపు గీతాంజలి -564, బాణావత్ అరుణ్ -541, బోయిన్పల్లి అక్షర శ్రీ 516,కళ్యాణ్ కార్ నందిని 507, కళ్యాణ్ కార్ అశ్విని 506, రిత్విక రెడ్డి 496ల తో పాటు పదవ తరగతిలో పాసైన అందరి విద్యార్థులను సన్మానించి పాఠశాల అభివృద్ధికి విద్యార్థులలో విజ్ఞానం పెంపొందించడం కోసం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాయ సహకారాలు అందిస్తామని గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వజీద్.వార్డు సభ్యులుకొండమోని రాజశేఖర్.దుబ్బ మల్లేష్.శెట్టి రాజశేఖర్. కొమ్ము సురేష్.ఎంగి వెంకటమ్మ రాజు.గాదేరేణు రెడ్డి.ఉపాధ్యాయ బృందం.తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 05 నేటి శుభోదయ :స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ,ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు.అనవసర వ్యయాన్ని తగ్గించుకుని,ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ,వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు.స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు,అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని,సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు.నగర పాలక సంస్థలు,మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం,తాగునీటి సరఫరా,వీధి దీపాలు,తడి,పొడి చెత్త సేకరణ,పచ్చదనం పెంపు,పన్ను వసూళు ,,స్వయం ఉపాధి పథకాల అమలు,ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు,గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం,ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ......గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు.దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ,వారి సామాజిక,ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు.ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని,పల్లె,పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి,అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు.ఆర్థిక అసమానతలు,సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి,మానవ సంపద,వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు.ఈ దిశగా ప్రజలకు,ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా,పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు.ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు,మేయర్లు,చైర్ పర్సన్లు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం,స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.నిధుల కోసం పూర్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.పన్ను వసూళ్లు,ప్రకటనలపై వచ్చే రాబడి,వృత్తి పన్ను,వ్యాపార వాణిజ్య సముదాయాలు,ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు.స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు,అధికారుల నుండి సలహాలు స్వీకరించారు.వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు.సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి,ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్,అశ్విని తానాజీ వాకడే,రాజాగౌడ్,చంద్రయ్య,వెంకటేశ్వర్లు,నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్,డీపీఓ శ్రీనివాస్,మున్సిపల్ చైర్ పర్సన్లు,కమిషనర్ లు,డీఎల్పీఓలు,ఎంపీడీఓలు,ఎంపీఓలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ మంత్రి తుమ్మల

**త్రీ టౌన్ కాంగ్రెస్ కార్పొరేటర్లు**
**- ఖమ్మం నగర చరిత్రలో అతిపెద్ద మౌలిక ప్రాజెక్టులు**
**- రాష్ట్రంలోనే ఖమ్మం నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మంత్రి వందల కోట్లతో ఖమ్మం అభివృద్ధి పరుగులు**
**వేసవిలో నీటి ఎద్దడి, కరెంటు కోతలు లేకుండా చేసిన తుమ్మల- అభివృద్ధికి మారుపేరుగా తుమ్మల హయాం**
**- కేబుల్ బ్రిడ్జి, కరకట్ట నిర్మాణం**
**- మంత్రి తుమ్మల పనితీరుకు నిలువెత్తు నిదర్శనాలు**
**- త్రీటౌన్‌లో మీడియా సమావేశంలో నేతల విశ్లేషణ**
**- రూ.180 కోట్ల కేబుల్ బ్రిడ్జి పనులు తుదిదశలో 8.5 కి.మీ మున్నేరు ప్రొ-టె-క్షన్ వాల్‌కు భారీ వ్యయం**
**- ట్రాఫిక్, వరద సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వర్షాకాలానికి ముందే పనుల పూర్తి లక్ష్యం**
**- ఖమ్మం నగర రూపురేఖలు మారనున్నాయని నేతల అభిప్రాయం- సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కల సాకారం చేసిన అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల**
**- విలేకరుల సమావేశంలో త్రీ టౌన్ కార్పొరేటర్లు వెల్లడి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర అభివృద్ధి చరిత్రలో కేబుల్ బ్రిడ్జి, మున్నేరు ప్రొ-టె-క్షన్ వాల్ ప్రాజెక్టులు అత్యంత కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని త్రీ టౌన్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. త్రీటౌన్ పరిధిలోని కేబుల్ బ్రిడ్జి ఆవరణలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో త్రీ టౌన్ కార్పొరేటర్లు కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, కొప్పెర సరిత ఉపేందర్, తోట ఉమారాణి వీరభద్రం, ధనాల రాధ, డోన్‌వాన్ సరస్వతి రవినాయక్‌లు ఈ అంశాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ స్థాయిలో నిధులు కేటాయించి ఈ ప్రాజెక్టులను చేపట్టడం విశేషమని పేర్కొన్నారు. నగర భవిష్యత్తును మార్చే సామర్థం ఈ ప్రాజెక్టులకు ఉందని వివరించారు. ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా వీటిని అత్యున్నత ప్రాధాన్యంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఖమ్మం నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనాలు చేకూరేలా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారని వారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం నగరానికి ప్రత్యేక గుర్తింపు తుమ్మల హయాంలో వచ్చిందని గుర్తు చేశారు. వేల కోట్ల రూపాయలతో ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధిని, త్రీ టౌన్ ప్రాంత అభివృద్ధిని పరుగులు పెట్టించారని అన్నారు.నగరంలో పార్కులు, సీసీ రోడ్లు, ఎటు చూసినా అభివృద్ధే కనిపిస్తోందని అది తుమ్మల మార్క్ పాలనకు గుర్తింపు అని అన్నారు. గత హయాంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీని ఖమ్మం నుంచి తరలించాలనే బీఆర్ఎస్ పార్టీ ప్రణాళికలు చేసిందని అటువంటి దశ నుంచి త్రీ టౌన్‌కు ప్రధాన వనరుగా ఉన్న మార్కెట్‌ను అదే ప్రాంతంలో ఉంచి రూ. 150 కోట్లతో మార్కెట్ అభివృద్ధి చేశారని 80వేల బస్తాల కెపాసిటి ఉన్న ఖమ్మం మార్కెట్‌ను 2 లక్షల బస్తాలు నిల్వ ఉంచే స్థాయికి తీసుకొచ్చిన ఘనత తుమ్మల నాగేశ్వరరావుకు చెందుతుందన్నారు. మార్కెట్ చుట్టూ రూ. 14 కోట్లతో 70 అడుగుల రోడ్ల వెడల్పు నిర్మాణం చేపట్టిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. వెనుకబడిన తరగతుల వసతిగృహ నిర్మాణాల కోసం రూ. 9 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారని అన్నారు. రైతులు నగరంలోకి వెళ్ళకుండా నేరుగా మార్కెట్‌కు వచ్చే విధంగా కోట్ల రూపాయలతో రోడ్లను నిర్మించారని గుర్తు చేశారు. సారధీనగర్‌లో రైల్వేఅండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసిన ఘనత తుమ్మలకే చెందుతుందని గుర్తు చేశారు. అమృత్ స్కీం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మంజూరు చేసి ప్రాజెక్టును ప్రారంభించిన ఘనత ఆయనదేనన్నారు.

**- రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి**

ఖమ్మం నగరానికి ప్రతీకగా నిలిచే కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు రూ.180 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించ బడినట్లు నాయకులు వివరించారు. సుమారు 300 మీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న ఈ బ్రిడ్జి నాలుగు లేన్లతో అత్యాధునిక సదుపాయాలతో రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫుట్‌పాత్‌లు, డివైడర్ వంటి సౌకర్యాలతో ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించేలా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం పనులు తుదిదశకు చేరుకున్నాయని





వెల్లడించారు. త్వరలోనే ప్రజలకు అందుబాటు లోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీ సమస్యను గణనీయంగా తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నగర సౌందర్యాన్ని పెంచే ప్రతీకాత్మక నిర్మాణంగా ఇది నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మౌలిక వసతిగా ఈ బ్రిడ్జి నిలవనుందని తెలిపారు.

**- మున్నేరు ప్రొ-టె-క్షన్ వాల్ ప్రాముఖ్యత**

మున్నేరు ప్రొ-టె-క్షన్ వాల్ నిర్మాణం ఖమ్మం నగర భద్రతకు కవచంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. మొత్తం 8.5 కిలోమీటర్ల పొడవున ఈ వాల్ నిర్మాణం కొనసాగుతోందని వివరించారు. వరద ముప్పును తగ్గించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని తెలిపారు. భారీ నిధులతో ఈ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గతంలో వరదల వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టును ప్రాధాన్యంతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ఇది అత్యంత అవసరమని పేర్కొన్నారు. నగర భద్రతా వ్యవస్థలో ఇది కీలక భాగంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

**- వేగంగా సాగుతున్న పనులు**

కేబుల్ బ్రిడ్జి, మున్నేరు వాల్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో పనులు నిరంతరంగా జరుగుతున్నాయని వివరించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం చోటు-చేసుకోకుండా చర్యలు తీసుకుంటు-న్నట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిపారు. అవసరమైన సాంకేతిక సదుపాయాలు వినియోగిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పనుల పురోగతిపై తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

**- నగరాభివృద్ధికి కొత్త దిశ**

ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఖమ్మం నగర రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. వరదల నుంచి నగరానికి శాశ్వత రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వివరించారు. పెట్టు-బడులను ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నగరంలో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందించడమే లక్ష్యమని చెప్పారు. అభివృద్ధి దిశగా ఖమ్మం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై మీడియాకు పూర్తి వివరాలు అందించారు. ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించడం తమ బాధ్యత అని తెలిపారు. ఖమ్మం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు.

## 44 వ డివిజన్ లో గడప గడపకు మిషన్ భగీరీథ త్రాగునీరు సరఫరా

**: పాలెపు విజయ వెంకటరమణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44 వ డివిజన్ లో ప్రతి గడప గడపకు మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం ఆమె మిషన్ భగీరీథ త్రాగునీరు సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ సహకారంతో 44 వ డివిజన్ లో మిషన్ భగీరథ కొత్తగా మంచినీటి పంపు కనెక్షన్ లెనిన్ నగర్, గంగపుత్ర వీధి లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ మిషన్ భగీరథ కొత్త మంచినీటి



పంపు కనెక్షన్ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తె.యూ భూముల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 05 నేటి శుభోదయ :తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 100 ఎకరాలకు పైగా భూమిని వ్యవసాయ కాలేజీకి బదిలీ చేయడాన్ని నిరసిస్తూ,తె.యూ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ,పిడిఎస్యు,టియుసిఐ,పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్ ఌ బీ గెస్ట్ హౌస్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షత వహించారు.సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ,సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు,సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ లు మాట్లాడుతూ......తెలంగాణ యూనివర్సిటీ భూములను మరో యూనివర్సిటీకి చెందిన కాలేజీకి ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు.ఇప్పటికే తెలంగాణ యూనివర్సిటీ భూములు తరచూ కబ్జాలకు గురవుతున్నాయన్నారు. యూనివర్సిటీ భూములపై సర్వే నిర్వహించి,రక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు.సెలవు రోజుల్లో విద్యార్థులు లేని సమయంలో యూనివర్సిటీ భూములను బదిలీ చేయడం కుట్రగా కనిపిస్తుందన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముకోవాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులు ప్రజలు ఉద్యమాలతో బుద్ధి చెప్పారన్నారు.అదే స్ఫూర్తితో తెలంగాణ యూనివర్సిటీ భూములను పరిరక్షించుకుంటామన్నారు.

జిల్లాలోని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి యూనివర్సిటీ భూములను తిరిగి బదిలీ చేయించాలన్నారు.వ్యవసాయ కాలేజీ కోసం అన్ని రకాల సౌకర్యాలతో జక్రాన్ పల్లి మండలంలో భూములు ఉన్నాయన్నారు.అక్కడ ఏర్పాటు చేస్తే జిల్లా రైతాంగానికి విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.ఎన్నో పోరాటాలతో తెలంగాణ యూనివర్సిటీ సాధించుకున్నామని,యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మరోసారి ఐక్య పోరాటాలకు సిద్ధమవుదామని పిలుపునిచ్చారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కే.గణేష్,ఎల్.అనిల్ కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్,ఎన్.ఎస్.యు.ఐ తె.యూ అధ్యక్షులు శ్రీశైలం,ఏ.ఐ.పీ.ఎస్.యు ఉపాధ్యక్షులు గోపాల్,డీటీఎఫ్ నాయకులు శ్రీధర్,ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు శివరాజ్,పి.డి.ఎస్.యు నగర అధ్యక్షులు నసీర్ జిల్లా నాయకులు నితిన్,సృజన్,మమత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ వేదికగా సమస్యల పరిష్కారం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి- అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుకు మూడు నెలల్లో పరిష్కారం- రాబోయే నెల రోజులలో సాదా బైనమా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
**- ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**





ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల దరఖాస్తులను ప్రజా దర్బార్ కార్యక్రమంలో నేరుగా స్వీకరించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అధికారులను ప్రజల వద్దకు పంపి దరఖాస్తులు స్వీకరించామని, ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ లో 10 నుంచి 12 గ్రామాలు ఉండేలా చూసుకుని ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని తెలిపారు. గ్రామ సమస్యలు, ప్రజల వ్యక్తిగత సమస్యలు కూడా ప్రజా దర్బార్ కార్యక్రమంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. 7 క్లస్టర్ పరిధిలో ఇప్పటి వరకు ప్రజల నుంచి పదివేల దరఖాస్తులు వచ్చాయని అన్నారు. 7 క్లస్టర్ పరిధిలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 4500 నుంచి 5 వేల వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తులు వచ్చాయని, 2 వేల దరఖాస్తులు భూ సమస్యలపై వచ్చాయని పేర్కొన్నారు. ధరణి పేరిట అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వీటిని మనం భూ భారతి ద్వారా పరిష్కరించామని, పెండింగ్ ఉన్న సాధా బైనామా దరఖాస్తులు అర్హత ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.8వ క్లస్టర్ పరిధిలో 9 గ్రామాలకు చెందిన ప్రజలను నేడు పిలవడం జరిగిందని ప్రతి ఒక్కరి నుంచి తానే స్వయంగా దరఖాస్తు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి దరఖాస్తు రికార్డ్ చేస్తామని అన్నారు. రాబోయే 35 రోజులలో సాదా బైనమా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు. సాదా బైనామాలో కొంత మంది ప్రభుత్వ భూములకు కూడా రిజిస్ట్రేషన్ చేయమని దరఖాస్తులు పెట్టారని, అటువంటివి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబడవని అన్నారు. గ్రామాలలో ఇండ్లపై నుంచి వెళ్లే 11 కెవి, 33 కేవి విద్యుత్తు లైన్స్ మార్చడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా ఇండ్లపై నుంచి ప్రమాదకరంగా విద్యుత్తు లైన్లు వెళితే వాటిని మార్చేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన నూతన విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన నిరుపేద లందరికీ నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందేలా చూస్తామని అన్నారు. పేదలు అందించిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తుకు మూడు నెలల్లోగా పరిష్కారం చూపుతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు అండగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పదేళ్ల పాలనలో పేదల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన సొమ్ము అప్పటి ప్రభుత్వం దోపిడి చేసిందని మంత్రి విమర్శించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు 8వ క్లస్టర్ లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. 7 విడతల్లో దాదాపు పది వేల దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయని, వీటిలో అర్హత ఉన్న దరఖాస్తులు పరిశీలించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత మహాసభల విజయవంతం కై ఉధృత ప్రచారం



తిరుమలాయపాలెం మే 5( నేటి శుభోదయ ):మే 11, 12,13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మహాసభలను జయప్రదం చేయాలనిలి . అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయు కె ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మహాసభల విజయవంతం చేయాలని రాయల వెంకటనారాయణ భవనం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ చేసినారు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు ప్రజల కడుపు నింపుతూ తను కష్టాల కొలిమిలో కాలుతున్నాడని అన్నారు. భూమిలో విత్తనం నాటిన నుండి పంట తోలుకొని మార్కెట్లో అమ్మే వరకు అడుగడుగునా దగాకు, దోపిడీకి గురవుతున్న ఏకైక వ్యవస్థ రైతుదేనని అన్నారు. పుండు మీద కారం చల్లిన చందంగా అతివృష్టి అనావృష్టిలతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు రైతులకు ఉరితాలుగా మారుతున్నాయని అన్నారు . విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు కల్తీ, కూలీల కొరత, మార్కెట్లో దళారీల బెడద ఒకటేమిటి అన్ని రైతుకి ప్రతిబంధకాలేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలోనే భారత వ్యవసాయ రంగం, రైతాంగం పట్ల కార్పొరేట్ శక్తుల కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ఇచ్చిన హామీ విస్మరించి పంట గిట్టుబాటు ధర చట్టం చేయటం లేదన్నారు. ఎరువులకు విత్తనాలకు పురుగుమందులకున్న సబ్సిడీని పూర్తిగా రద్దుచేసి కంపెనీలకు స్వేచ్ఛనిస్తున్నారని విమర్శించారు. బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అప్పులు ఇవ్వక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు మోసపోతున్నారని అన్నారు. ఇంకా కౌలు రైతులు సమస్యలు చెప్పనలివి కాకుండా ఉన్నాయని అన్నారు. ఇంకా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇల్లందులో జరిగే అఖిల భారత ప్రథమ మహాసభలలో వివరంగా చర్చించనున్నామని అన్నారు. రైతు పక్షపాతి వద్దే శోభనాదీశ్వరరావు, ప్రదీప్ సింగ్ ఠాకూర్,ఇల్లందు ఎమ్మెల్యే మాజీ గుమ్మడి నరసయ్య, పోటు రంగారావు అరుణ క్క తదితరులు హాజరుకానున్నారని అన్నారు. మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన సుమారు 25 వేల మందితో జరగనుందని రెండవ రోజు ఎంపిక చేసిన ప్రతినిధులు 16 రాష్ట్రాల నుండి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు వెంకటస్వామి. శంకర్. బొమ్మగాని వెంకన్న. ఎడ్లపల్లి నవీన్. విజయ్. వడ్లమూడి వెంకయ్య. పోతులూరి. తాత హనుమంతరావు. కాంపాటి రామారావు. నరసయ్య. తదితరులు పాల్గొన్నారు

## హస్నాబాద్ లో కంటి వైద్య శిబిరం



తిరుమలాయపాలెం/ మే 5 / నేటి శుభోదయ:హస్నాబాద్ గ్రామంలో సర్పంచ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి అపూర్వమైన స్పందన లభించింది ఈ కంటి వైద్య శిబిరంలో గ్రామంలోని సుమారు వందమంది కంటి సమస్యను చూపించుకున్నారు వారిని గమనించిన వైద్యులు కొందరికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేస్తామని మరికొందరికి కళ్ల అద్దాలు 50% డిస్కౌంట్తో ఇస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు మరియు సర్పంచ్ కొవ్వూరి పద్మ గారు కొవ్వూరి సత్తిరెడ్డి గారు ఈ కీసర సంకీర్తన రెడ్డి గారు కొవ్వూరి సందీప్ రెడ్డి గారు మోటపూతల శ్రీనివాస్ గారు కాశిమల్ల మహేంద్ర నాద్ గారు కొత్తపల్లి వెంకటరెడ్డి గారు పల్లి భాస్కర్, పల్లి నవీన్ పాల్గొన్నారు..



# తమిళనాట విజయ్ గర్జన

**- కాంగ్రెస్ మద్దతుతో కోటపై దళపతి జెండా**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి విజయ్ తమ మద్దతు కోరినట్లు స్పష్టమైంది. "తమిళనాడులో కొత్త పరిస్థితులు ఏర్పడ్డాయి. విజయ్ ప్రతిపాదనపై అధిష్టానం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది" అని వేణుగోపాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, విజయ్ వైపు మొగ్గు చూపితే తమిళనాట సరికొత్త రాజకీయ శకం ప్రారంభం కావడం ఖాయం.ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సొంత నియోజకవర్గం కొలత్తూరులో టీవీకే అభ్యర్థి చేతిలో ఓడిపోవడం ఈ విజయ ప్రభంజనాన్ని సూచిస్తోంది. విజయ్ కేవలం తన క్రేజ్‌తోనే కాకుండా, పక్కా మేనిఫెస్టో, యువత మద్దతుతో డీఎంకే కంచుకోటలను బద్దలు కొట్టారు. అటు పీఎంకే, లెఫ్ట్ పార్టీలు, ఇతర చిన్న పార్టీల మద్దతు కోసం కూడా టీవీకే చర్చలు జరుపుతోంది.ఒకవేళ కాంగ్రెస్ తన 5 సీట్లతో విజయ్‌కు మద్దతు ఇస్తే, విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి మార్గం సుగమం అవుతుంది. మే 7వ తేదీన ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# ధాన్యం రైస్ మిల్లులకు వెంటనే తరలించాలి

**. అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్**



మహబూబాబాద్, మే 5 (నేటి శుభోదయ) : జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, తదితర శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, టార్పాలిన్స్, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, రవాణా చేయుటకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులను కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు, ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు మంగళవారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, తండ ధర్మారం, అబ్బాయిపాలెం, హేమ దుర్గా రైస్ మిల్లును, దంతాలపల్లి మండలం బిరి శెట్టి గూడెం, పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, అందుకు సంబంధించి రైతు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, ప్రస్తుత వాతావరణం మార్పుల చేర్పుల నేపథ్యంలో కేంద్రాల వద్ద నిలువ ఉన్న ధాన్యం వర్షంలో తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాతావరణ మార్పుల వివరాలను రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలని తెలిపారు, లారీ కాంట్రాక్టర్స్, హమాలీలు,రవాణా చేయు సందర్భంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఎక్కడైనా కేంద్రాల నిర్వహణపై అవకతవకలు, అక్రమాలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు, రైతుల సౌకర్యార్థం ధాన్యం కేంద్రాల నిర్వహణ రవాణా తదితర సందర్భాలలో ఏదైనా సమస్యలు ఏర్పడితే వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 7995050789 కు సమాచారం అందించాలని కోరారు, ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్, సివిల్ సప్లై మేనేజర్ నరసింహారావు తహసీల్దారులు కృష్ణవేణి, శ్రీనివాస్, వినోద్, సునీల్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# బీజేపీలోకి కాంగ్రెస్ మాజీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూర్నేని రాము చేరిక

**మాధవనేని రఘునందన్ సమక్షంలో 60 మంది చేరిక**



మహబూబాబాద్, మే 5 (నేటి శుభోదయ) : భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులవుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూర్నేని రాము బీజేపీలో చేరారు. మంగళవారం మానుకోట జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ సమక్షంలో ఆయన పార్టీలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా మాధవనేని రఘునందన్ సూర్నేని రాముకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాముతో పాటు సుమారు 60 మంది అనుచరులు కూడా బీజేపీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా మాట్లాడిన మాధవనేని రఘునందన్ తెలంగాణలో రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత, విద్యావంతులు, రైతులు, మేధావులు సహా అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ఆ ఫలితాలు గ్రామ స్థాయికి చేరుతున్నాయని పేర్కొన్నారు. సూర్నేని రాము మాట్లాడుతూ మానుకోట జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీని విస్తరించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల సుధీర్ రెడ్డి, రామచంద్ర రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం అశోక్, చీకటి మహేష్, మదన్, ధార ఇందు భారతి, పద్మ, రేష్మ, 26వ వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవి బాలునాయక్, చుక్కా శ్యాంప్రసాద్, అజ్మీర శ్రీకాంత్, శైలజ తదితరులు పాల్గొన్నారు.కురవి శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎంపీ..,రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటనలో భాగంగా బిజెపి ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మంగళవారం ఖమ్మం నుండి మహబూబాబాద్ వెళ్తూ మార్గమధ్యలో కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన రాకతో మండల బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన ఎర్రజెండా శకం 50 ఏళ్లలో తొలిసారి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ ఓటమితో దేశంలో కమ్యూనిస్టుల పాలనకు తెరపడింది. గత 50 ఏళ్లలో ఒక ముఖ్యమంత్రి కమ్యూనిస్టు పార్టీ నుంచి లేకపోవడం ఇదే తొలిసారి. బెంగాల్లో 34 ఏళ్లు, త్రిపురలో 25 ఏళ్ల పాటు సాగిన వారి పాలన ఇప్పటికే ముగియగా, ఇప్పుడు కేరళలోనూ పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం పరాజయం పాలైంది. దీంతో దేశంలో ఎర్ర జెండా పాలన లేని పరిస్థితి నెలకొంది.

# కురవి మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**అధికారుల కళ్లుగప్పి.., చెరువుల మట్టి దోపిడీ..!**

**పెద్ద తండా చెరువులో అక్రమ తవ్వకాలు**

**పట్టించుకోని యంత్రాంగం.. ఆందోళనలో రైతాంగం**



మహబూబాబాద్, మే 5 (నేటి శుభోదయ) : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ప్రభుత్వ సంపదను యథేచ్ఛగా కొల్లగొడుతున్నారు. ముఖ్యంగా మండలంలోని పెద్ద తండా చెరువు పరిసరాల్లో మట్టి మాఫియా రోజురోజుకూ రెచ్చిపోతోంది. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాల్లో భారీ యంత్రాలతో చెరువు గర్భాన్ని తవ్వి, ట్రాక్టర్లు, లారీల ద్వారా మట్టిని తరలిస్తూ కోట్ల రూపాయల దందాను కొనసాగిస్తున్నారు.

**నిర్వీర్యమవుతున్న నీటి నిల్వ సామర్థ్యం :**

అక్రమ తవ్వకాల కారణంగా చెరువు స్వరూపం మారిపోవడమే కాకుండా, దాని నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గుతోంది. "నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు చేపట్టడం వల్ల రాబోయే వర్షాకాలంలో నీరు నిల్వ ఉండని పరిస్థితి ఏర్పడింది" అని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి, పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు.

**రాజకీయ అండదండలతోనే..**

ఈ అక్రమ వ్యాపారం వెనుక కొందరు రాజకీయ ప్రభావశీలుల హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వారి అండదండలతోనే మాఫియా ఇంత బహిరంగంగా కార్యకలాపాలు సాగిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు 'తెలిసినా తెలియనట్లు' వ్యవహరిస్తుండటం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా, ప్రకృతి వనరులు నాశనమవుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చర్యలు తీసుకోకుంటే ఆందోళన తప్పదు:**

జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాలను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ నేతతో సెల్ఫీలు

**డాక్టర్ వీరన్న తీరుపై సొంత పార్టీలోనే విమర్శలు!**

మహబూబాబాద్, మే 5 (నేటి శుభోదయ) : రాజకీయాల్లో ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తాజాగా మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో చోటుచేసుకున్న ఓ ఘటన రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ పార్టీలో కీలక పదవిలో ఉంటూ, బీజేపీ ఎంపీతో కలిసి పూజల్లో పాల్గొనడం, సెల్ఫీలు దిగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**రఘునందన్ రావుతో కలిసి పూజలు :**





ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో భాగంగా బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం ఖమ్మం నుండి మహబూబాబాద్ వెళ్తూ మార్గమధ్యలో కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ హెల్త్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్న నాయక్ ఆయనతో కలిసి ప్రత్యేక పూజల్లోఓపాల్గొన్నారు. అంతటితో ఆగకుండా ఎంపీతో సెల్ఫీలు దిగి సందడి చేశారు.

**కాంగ్రెస్‌లో కలకలం :**

పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వీరన్న నాయక్, ప్రత్యర్థి పార్టీ నాయకుడితో కలిసి కనిపించడంపై కాంగ్రెస్ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. "పదవులు పొందేది కాంగ్రెస్ నుంచి.. భజన చేసేది మాత్రం బీజేపీకా?" అంటూ తోటి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కష్టపడి పనిచేసే వారికే పదవులు దక్కుతాయని నమ్ముతుంటే, పదవిలో ఉండి బీజేపీ నేతల చుట్టూ తిరగడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.

**బిజెపి వైపు డా. వీరన్న చూపు..**

ఈ పరిణామాల నేపథ్యంలో డాక్టర్ వీరన్న నాయక్ త్వరలో కాషాయ కండువా కప్పుకోనున్నారా? అనే అనుమానాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్‌లో ఉంటూనే బీజేపీ నేతలతో సాన్నిహిత్యం పెంచుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటో తెలియక కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు. ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# అర్హతే ప్రామాణికం, మూడు నెలల్లో పరిష్కారం

**- ప్రజా దర్బార్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభయం సాదాబైనామాలకు 35 రోజుల్లోనే మోక్షం, అక్రమాలకు తావులేదు**



ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుకు మూడు నెలల్లోపు పరిష్కారం చూపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాధితుల నుంచి స్వయంగా విన్నపాలను స్వీకరించారు.

**- భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ**



గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తంటాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను తాము 'భూ భారతి' ద్వారా తొలగిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సాదాబైనామా దరఖాస్తులను అర్హత మేరకు రాబోయే 35 రోజుల్లో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అయితే, సాదాబైనామా పేరుతో ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అటువంటి దరఖాస్తులను తిరస్కరిస్తామని గట్టిగా హెచ్చరించారు.

**- ప్రజల ముంగిటకే పాలన**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకు నిర్వహించిన 7 క్లస్టర్ల పరిధిలో వచ్చిన పది వేల దరఖాస్తులలో 5 వేల వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసమే రావడం ప్రజల అవసరాన్ని సూచిస్తోందని, వీటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# దినత్వంతో చూసే ఆ చూపులు

**ఆ చూపుల్లో దీనత్వం ఉంది ఆ చూపుల్లో వేదన ఆ వేదన బాధల గాథ ఉంది..**

ప్రపంచమంతా దీర్ఘమైన విషాదంలో మునిగినప్పుడు యుద్ధంలో సర్వస్వం కోల్పోయి తల్లిదండ్రులను పిల్లలు పిల్లల్ని తల్లిదండ్రులు వృద్ధులు ఒకరేమిటి సర్వం విధ్వంసం అయినప్పుడు దిక్కుతోచని ఒక దీనత్వపు చూపులు ఉన్నాయి అనుకోకుండా సముద్ర ప్రయాణంలో పెద్ద తుఫానుకు పడవ మునిగి పోయినప్పుడు అందులో ప్రయాణించి సర్వులు ప్రాణాలు కోవిని పోయినప్పుడు ఒక తల్లి పిల్లవాణ్ణి రక్షించడం కోసం పట్టు వీడకుండా తనే ప్రాణాలు కోల్పోయినప్పుడు ఆ పిల్లవాడు తల్లిని కాపాడుతున్నట్టుగా పట్టుకున్న దృశ్యం మనల్ని కదిలిస్తుంది పట్టు వీడని తల్లి మాతృత్వపు మమకారానికి అద్దం పడుతుంది చరిత్రలో చాలా చోట్ల దీనాత్వం మనల్ని కారుణ్యానికి బాధలకు గురిచేస్తుంది ధైర్యం మానవుని నడిపిస్తుంది కానీ దిక్కులేని అనాధకు ఎవడిస్తాడు ధైర్యం కారుణ్యం అంతా మానవ జీవితమంతా కారుణ్యపు అడుగుజాడల్లోనే నిలుస్తుంది పేదవానికి ఉన్న గుడిసె పోయినప్పుడు ఎవరు దిక్కు అంబరాలే వాడికి దిక్కు పంచభూతాలు వేయడానికి తోడు నీడ ఏదేమైనా దీనత్వం మనల్ని కదిలిస్తుంది దీనత్వం చూసినప్పుడు కదలని హృదయం ఉన్నప్పుడు దీనత్వం దిగులు కలిగిస్తుంది వేదనకు నిలయం అవుతుంది. ఈ దినత్వాన్ని పారదోలే ఆయుధ మొక్క మానవత్వమే ఒక మంచితనమే ఒక ప్రేమ హృదయవే డాక్టర్ అంజనా శ్రీ ఖమ్మం బోనగిరి కోట 7702537453. జీవితం పలుకోనాలలో సాగిపోయే ఒక నావ జీవితానికి భిన్నముఖాలు ఉంటాయి ఒక్కొక్కటి ఒక్కొక్క ముఖం అనేక ముఖాలలో అనేక చూపుల సారాంశం ఉంది మానవాళిని నడిపించే విభిన్నమైనవే ఆలోచనలు ఒక్కొక్కటి ఒక్కొక్క సారాంశంగా బయలుదేరుతుంది జీవితమే అనుభవాల గుణపాటాన్ని నేర్చుకుని ముందుకు సాగిపోయే చిత్రం విచిత్రం విలక్షణం అయినా మానవుడు భిన్న సారాంశాల తాత్విక చింతన మూర్తి అందుకే మనిషి పయనించే ఒక పక్షి అతనిలో ఆలోచనల నది సాగిపోతూనే ఉంటుంది.... డాక్టర్ అంజన శ్రీ కంభం బోనగిరి కోట7702537453

# పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరిన షేక్ అఫ్జల్ కి అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పవిత్ర హజ్ మక్కా యాత్రకు కుటుంబ సభ్యులతో కలిసి బయలుదేరుతున్న ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఉద్యోగి షేక్ అఫ్జల్ కి శుభాకాంక్షల వెల్లువ కురిసింది. ఈ సందర్భంగా ఎంపీజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ అఫ్జల్ నివాసానికి వెళ్లి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖాసిమ్ మాట్లాడుతూ హజ్ యాత్ర ప్రతి ముస్లింకి జీవితంలో ఒక మహత్తర ఆధ్యాత్మిక సాధనగా నిలుస్తుందని, అల్లాహ్ దయతో అఫ్జల్ యాత్ర విజయవంతంగా, సాఫల్యంగా పూర్తవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని అఫ్జల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐదు రాష్ట్రాల్లో జాతీయ పార్టీలదే హవా

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఐదు రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జాతీయ పార్టీలది హవా కొనసాగింది. బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్ అనుసరించిన విధానాలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన చొరబాటుదారులైన రోగ్యాలను నియంత్రించకపోగా వారికి ఆశ్రమం కల్పించి బాగా వేసుకునేందుకు అవకాశం కల్పించింది. అది ఒక కారణం కాదా శాంతిభద్రతలు క్షీణించటం కూడా ఒక ప్రధాన కారణం. ఓటర్లు సైతం ఎన్నో ఏళ్లుగా ఉన్న తృణం కాంగ్రెస్ అధికారం నుండి మార్పు కోరుకున్నారు. బిజెపికి పట్టం కట్టారు. అస్సాంలో తిరిగి బిజెపి కలిసి తమ పట్టును పదిలపరచుకుంది. అలాగే పుదుచ్చేరిలో భాగస్వా మ్య పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలలో విజయం సాధించింది. ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల మూడు రాష్ట్రాలు బిజెపి కైవసం చేసుకుని అధికారం చేజిక్కించుకుంది. ఇది రానున్న ఎన్నికలకు నూతన వారెవడిన చెప్పవచ్చు. ఎన్నికలు బిజెపి బలాన్ని మరింత పెంచాయని చెప్పవచ్చు. అలాగే కేరళలో ఏలుబడిలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ లా ప్రస్థానానికి స్వస్తి పలికి కాంగ్రెస్ కూటమి అయిన యు డి ఎఫ్ ప్రభుత్వానికి అధికారం ఓటర్లు చెప్పారు. ఇది గొప్ప పరిణామంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరినట్లుగా చెప్పవచ్చు. తమిళం ఎన్నికలు విషయానికి వస్తే ఎన్నో ఏళ్లుగా ఏలుతున్న రెండు పార్టీలైన డిఎంకె. అన్నాడీఎంకే ప్రస్థానం చెక్ ఓటర్లు దళపతి విజయ్ పార్టీ అయినా టీవీ కె పార్టీకి పట్టం కట్టారు. రెండు పార్టీలతో విసిగెత్తిన ఓటర్లు ప్రజలు మార్పును కోరుకొని ఆ పార్టీ ఓటు వేయడం జరిగింది. రానున్న ఎన్నికలకు ఇది రానున్న ఎన్నికలకు మార్పుగా చెప్పవచ్చు

భవిష్యత్తులో ఎన్ని మార్పులు జరగవచ్చు అనేది ఓటర్ యొక్క తీర్పుపై ఆధారపడి ఉంది. ఈ ఎన్నికలు ప్రజల మార్పు అద్దం పట్టాయి. పరిణామాలు ఏ విధంగా ఉంటాయి. రానున్న ఎన్నికలలో వేచితుడాల్సిన అవసరం ఎన్నికలు వరవడిని బట్టి ప్రజలు మార్పులు ఆహ్వానిస్తున్నారు అని భావించవచ్చు.

# ముద్దుల మేనమామ పాటకు 4 అవార్డులు




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: గతంలో ఎన్నడూ లేని విధంగా మేనమామ ప్రాధాన్యతను తెలియ చేస్తూ రాసి విడుదల చేసిన పాటకు నెల తిరగకముందే పోటీలో ముందడుగు వేయడంతో నాలుగు అవార్డులు వచ్చాయి.టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్స్ అసోసియేషన్ రెయిన్బో చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలోటాలీవుడ్ దాసరి ఫిలిం అవార్డ్స్-2026 రవీంద్రభారతిలో 4వ తేదీ డైరెక్టర్స్ డే న నిర్వహించడం జరిగింది. ఇందులో షార్ట్ ఫిలిమ్స్, డాక్యుమెంటరీ ఫిలిమ్స్ ప్రైవేట్ వీడియో పాటలకు పోటీలు నిర్వహించగా అదే రోజు ఈ ఒక్క పాటకు నాలుగు అవార్డులు రావడం విశేషం. ప్రముఖ మెజీషియన్, నటుడు రామడుగు వసంత్ రచించి, నటించిన ఈ పాటను గత నెల పదవ తారీకున ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ప్రముఖ సినీ నటులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ ఈ ముద్దుల మేనమామ పాటను గల్ గల్ చానల్లో విడుదల చేయగా ఈ అనతి కాలంలోనే 3.5 లక్షల మంది వీక్షకులకు పైగా ఈ పాటను చూడటం మరో విదేశం. ఈ పాటకు దర్శకత్వం వహించి తనే స్వయంగా రాసిన ఖమ్మం జిల్లా వాసి అయిన రామడుగు వసంత్ కు బెస్ట్ సాంగ్ డైరెక్టర్ అవార్డు అందుకున్నారు బెస్ట్ సాంగ్ మ్యూజిక్ డైరెక్టర్ గా అంజి పామిడి బెస్ట్ సాంగ్ కొరియోగ్రాఫర్ గా ఎం.పీ.చరణ్. బెస్ట్ సాంగ్ ప్రొడ్యూసర్స్ గా గుంటి వెంకటేష్, కాలే శ్రవణ్ కుమార్ లు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి అవార్డు నిర్వాహకులు కె.మోహన్, ప్రముఖ సినీ నటులు ఘర్షణ శ్రీనివాస్, సినిమా దర్శకులు మహేష్ చంద్ర, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగుల నరసింహారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొని ఈ అవార్డులు అంద జేశారు. కళరత్న మల్లం రమేష్, మొగిలి ఎంటర్టైన్మెంట్స్ మొగిలి గుణకర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చింతపల్లిలో 'క్రషర్' సెగ..!

. ఊరు కావాలా.. కంకర మిల్లు కావాలా

. సాయంత్రమైతే యుద్ధ వాతావరణం.

. ఇరాన్-ఇజ్రాయెల్ దాదులను తలపిస్తున్న బాంబుల మోత



మహబూబాబాద్, మే 5 (నేటి శుభోదయ) : మహబూబాబాద్ జిల్లా లోని కురవి ఉమ్మడి మండలం చింతపల్లి గ్రామంలో కంకర మిల్లు (క్రషర్) ఆగడాలపై ప్రజా ఉద్యమం మొదలైంది. "చింతపల్లి ముద్దు.. కంకర మిల్లు వద్దు" అనే నినాదంతో గ్రామ యువకులు, మహిళలు ఏకమై పోరాట బాట పట్టనున్నారు. క్రషర్ మిల్లు నిర్వాహకుల ఇష్టారాజ్యంతో గ్రామంలో సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయని గ్రామ సర్పంచ్ దీరవత్ వీరన్న, స్థానిక నివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.యుద్ధ క్షేత్రంలా గ్రామం..,ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో క్రషర్ మిల్లులో



జరిపే బాంబు పేలుళ్లు ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని తలపిస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ భారీ పేలుళ్ల ధాటికి ఇళ్ల గోడలు బీటలు బారి కూలిపోతున్నాయని, భవిష్యత్తులో గ్రామాన్ని వదిలి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను పునరావృతం కానివ్వబోమని, పార్టీలకతీతంగా ఊరిని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని మహేష్ గౌడ్, గంధసిరి యాకయ్య, నాగవెల్లి యాదగిరి, పిలుపునిచ్చారు.


నేడు క్షేత్రస్థాయి పరిశీలన – వరుస పోరాటాలు:ఈ సమస్యపై మంగళవారం సీరోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బృందం చింతపల్లి గ్రామాన్ని సందర్శించి, క్రషర్ మిల్లు వల్ల జరుగుతున్న నష్టాన్ని పరిశీలించనుంది. అనంతరం నిర్వహించే ప్రెస్ మీట్‌లో తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నారు.హైవే దిగ్బంధానికి సిద్ధం:వచ్చే ఎనిమిదవ తేదీన జిల్లా కలెక్టర్‌కు, మైనింగ్ అధికారులకు సామూహికంగా ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. ఒకవేళ అధికారులు స్పందించని పక్షంలో, గ్రామ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి చీఎ 365 హైవేను దిగ్బంధించి, క్రషర్ మిల్లు ముందు మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. మన ఊరు పదికాలాల పాటు చల్లగా ఉండాలంటే కంకర మిల్లును తరిమి కొట్టడమే ఏకైక మార్గమని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.

# యాదాద్రి, భద్రాద్రి ఫైళ్లు సీబీఐకి.. రిజిస్ట్రేషన్ల మోతకు రంగం సిద్ధం

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినేట్ సమావేశంలో రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.**

ప్రధానంగా విద్యుత్ రంగంలో జరిగిన భారీ అక్రమాలపై సీబీఐ విచారణకు మొగ్గు చూపడం, భూముల విలువ పెంపు వంటి నిర్ణయాలు రాజకీయంగా, పరిపాలనాపరంగా పెను సంచలనంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై కేబినేట్ కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన 114 పేజీల నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. ఈ కేసులో అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రమేయం ఉన్నందున నిష్పాక్షిక విచారణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది.భూముల ధరల సవరణరాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను శాస్త్రీయ పద్ధతిలో సవరించాలని కేబినేట్ నిర్ణయించింది. ప్రస్తుతం మార్కెట్ ధరలకు, ప్రభుత్వ ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో దీనిని క్రమబద్ధీకరించనున్నారు. ఈ నెల చివరి వారం నుంచే కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. అయితే, హిల్ట్ (ఎ×ూ) పాలసీ కింద దరఖాస్తు చేసుకునే వారికి ఊరటనిస్తూ.. పాత ధరలకే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీనికోసం ముందుగా 10 శాతం చెల్లించి, మిగిలిన 90 శాతాన్ని 90 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. పాల డైరీల బలోపేతం సోలార్ ప్రాజెక్టులు నల్గొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని (చీూ=హీూజ) జాతీయ పాడిపరిశ్రమ అభివృద్ధి బోర్డు అప్పగించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇకపై నిర్వహణ, మార్కెటింగ్ బాధ్యతలను ఎన్డీడీబీ చూసుకుంటుంది. మరోవైపు, విద్యుత్ పొదుపులో భాగంగా 9 జిల్లాల్లోని 33/11 కేవీ సబ్ స్టేషన్ల వద్ద పైలట్ ప్రాజెక్టుగా 18 సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.66.50 కోట్లను ప్రభుత్వం కేటాయించింది.ఓటీఎస్ వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పేరుకుపోయిన పన్ను బకాయిల క్లియరెన్స్ కోసం వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని కేబినేట్ ఆమోదించింది. దాదాపు రూ.5864 కోట్ల బకాయిలు ఉండగా, జరిమానాలు, వడ్డీలు మినహాయించి రూ.1686 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జల మండలికి చెల్లించాల్సిన నీటి బకాయిలను కూడా ఇదే పద్ధతిలో సర్దుబాటు చేయాలని నిర్ణయించారు. విద్యా రంగంలో మార్పులు, మార్కెట్ల కేటాయింపు రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, టీ-శాట్ వంటి సంస్థలన్నింటినీ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల నైపుణ్య శిక్షణలో ఏకరూపత వస్తుందని భావిస్తున్నారు. అలాగే, రంగారెడ్డి జిల్లా అజీజ్ నగర్‌లో 42 ఎకరాల్లో అత్యాధునిక కూరగాయల మార్కెట్ నిర్మాణానికి భూమిని కేటాయించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఇంచార్జ్ మంత్రులను సీఎం ఆదేశించారు.

# హెర్మూజ్‌లో చిక్కుకుపోయిన విదేశీ నౌకల కోసం ప్రాజెక్టు ఫ్రీడమ్



వాషింగ్టన్, మే 4: హెర్మూజ్ జలసంధి వద్ద నెలల తరబడి సరుకులతో చిక్కుకుపోయి ఉన్న నౌకల్లోని సిబ్బందికి మానవతా చర్యగా సహాయం అందించేందుకు 'ప్రాజెక్టు ఫ్రీడమ్'ను నిర్వహించనున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.ఈ సముద్ర ఆపరేషన్ ద్వారా ఇరాన్ చర్యతో హెర్మూజ్ వద్ద చాలాకాలంగా చిక్కుకుపోయిన నౌకలకు అమెరికా రక్షణగా నిలిచి మార్గదర్శనం చేస్తూ జలసంధిని దాటిస్తుందని చెప్పారు. కాగా, ఇరాన్ యుద్ధం ముగింపునకు చాలా సానుకూల చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. హెర్మూజ్ జలసంధిలో అమెరికా చేపట్టే ఎలాంటి చర్యనైనా కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘన కిందే భావిస్తామని ఇరాన్ ఐఆర్‌జీసీ హెచ్చరించింది.

# లంచం తీసుకుంటూ (ఏసీబీ)కి చిక్కిన వెల్జాల్ కార్యదర్శి శరత్

**-(ఏసీబీ)కి చిక్కిన తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కార్యదర్శి శరత్ కుమార్**





నేటిశుభోదయ :తలకొండపల్లి (మే:5)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. ఓక వ్యక్తి ఇంటి స్థలంలో పేరు మార్పుడి చెయ్యడం కోసం సామాన్యులను వేధిస్తూ,అందినకాడికి దండుకుంటున్న అధికారుల తీరుపై అవినీతి నిరోధక శాఖ (ఏ సి బి) కొరడా ఝుళిపించింది.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ లో కార్యదర్శిగా పనిచేస్తున్న ఏ శరత్ కుమార్ మంగళవారం రంగారెడ్డి ఏసీబీ, డి.ఎస్.పి ఆనంద్ కుమార్,అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు.రూ. 30,000 డిమాండ్... కార్యదర్శి శరత్ కుమార్ కేసు వివరాల్లోకి వెళ్తే.. ఒక బాధితుడు తన ఇంటి స్థలానికి సంబంధించి పేరు మార్పిడి చేయడానికి ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. అయితే.... ఈ ప్రక్రియను వేగవంతం చేసి, అనుమతి పత్రాలు చేతికి వచ్చేలా చూస్తానని కార్యదర్శి శరత్ సదరు బాధితుడికి చెప్పారు. దీని కోసం రూ. 30,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు 20,000 ఇవ్వడానికి ఒప్పుకున్నాడు.శరత్ డిమాండ్‌తో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం.... మంగళవారం మధ్యాహ్నం వెల్జాల్ గ్రామపంచాయతీలో బాధితుని వద్ద శరత్ కుమార్ 20,000 రూ. లంచం తీసుకుంటుండగా (ఏసీబీ) డి.ఎస్.పి ఆనంద్ కుమార్,బృందం కార్యదర్శి శరత్ కుమార్ ను చుట్టుముట్టింది.ఆయన వద్ద నుంచి లంచం తీసుకున్న రూ. 20,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.కార్యదర్శి చేతులకు రసాయన పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ అని తేలింది. దీంతో ఆయనను అదుపులోకి తీసుకున్న అధికారులు.... కార్యదర్శి పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకోవడానికి ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని (ఏసీబీ) డి.ఎస్.పి ఆనంద్ కుమార్,తెలిపారు.

# "మన పోలీస్-మన ఊరు" కార్యక్రమంలో భాగంగా కోహెడ గ్రామాన్ని సందర్శించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్, ఐ పి ఎస్..



సిద్దిపేట్, మే 5, నేటి శుభోదయం:సిద్దిపేట జిల్లా ప్రజలు మరియు పోలీసుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వకవాతావరణంలో సమస్యలనుపరిష్కరించడమే లక్ష్యంగా చేపట్టిన "మన పోలీస్ -- మన ఊరు" కార్యక్రమంలో భాగంగా నేడు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్రీమతి రష్మీ పెరుమాల్, ఐపీఎస్ కోహెడ గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి విచ్చేసిన సీపీ కి గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ పలుఅవగాహనకార్యక్రమాల్లో పాల్గొన్నారు.సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్‌లో 30 సీసీటీవీ




కెమెరాలు సెంట్రల్ మైక్ సిస్టమ్‌ను సీపీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తర్వాత స్థానిక పోలీసుల సహకారంతో ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన రన్నింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా నిబంధనలు పాటించడం మాదకద్రవ్యాల వ్యతిరేకత అంశాలపై నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. లక్ష్మీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వృద్ధులకు చేతికర్రలను పంపిణీ చేశారు.గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేయగా, యువత క్రీడల్లో రాణించేందుకు 30 మంది గ్రామ పెద్దలకు వాలీబాల్ కిట్లను అందజేశారు. పోలీస్ బృందం మరియు కోహెడ గ్రామ యువత మధ్య స్నేహపూర్వక వాలీబాల్ మ్యాచ్ నిర్వహించబడింది.ఒగ్గు కళాకారులు ట్రాఫిక్ నిబంధనలను కథారూపంలో వివరించగా, పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను పాటల ద్వారా తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.సీపీ ప్రసంగం -- ముఖ్యాంశాలుఈసందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ:"ఏప్రిల్ 1న ప్రారంభమైన 'మన పోలీస్ -- మన ఊరు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గత వారం అకునూర్ గ్రామాన్ని సందర్శించాము, నేడు కోహెడ గ్రామాన్ని సందర్శించడం ఆనందంగా ఉంది. పోలీసులు బయట వ్యక్తులు కాదు, 'మన పోలీస్' అనే భావన ప్రజల్లో కలగాలి."గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. వృద్ధుల నిర్లక్ష్యం, డ్రగ్స్ వినియోగం, మద్యం అలవాటు వంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొంటూ, గ్రామస్థులతో కలిసి వాటికి పరిష్కారం కనుగొంటామని తెలిపారు.ఒగ్గు కథలు, పాటలు, వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు మద్యం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం ద్వారాసమాజంలోసానుకూల మార్పు వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, సమాజంలో మంచి విలువలనుపెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.గ్రామ పెద్దలు యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎ.ఆర్. సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీను, కోహెడ ఎస్ఐ అభిలాష్, పోలీస్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.





# ఉత్తరాంధ్ర వారసులు.. పొలిటికల్ అవకాశాలు..

**రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు.**



రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు. యువ నేతలు కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. టికెట్ వస్తుందా రాదా అనే విషయాన్ని పక్కన పెడితే యువ నేతలు ఉత్సాహంగానే రాజకీయాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు .ఈ క్రమంలో రాయలసీమ నుంచి ఎక్కువ మంది యువ నేతలు కనిపిస్తుండగా.. అదే స్థాయిలో ఉత్తరాంధ్ర నుంచి కూడా యువ నేతలు రాజకీయ రంగ ప్రవేశం ఇప్పటికే చేశారు. మరి కొందరు రెడీగా కూడా ఉన్నారు. అయితే వీరిలో ఎంతమంది ప్రజలను ఒప్పించగలరు.. మెప్పించగలరు.. ఓటు బ్యాంకును సాధించగలరు.. అనే విషయాలు ఎటు తేలడం లేదు. గత ఎన్నికల్లోనే ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ వారసులను రంగంలోకి దింపాలని భావించారు. కానీ, పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటు వైసిపి ఇటు టిడిపి కూడా వారసులకు టికెట్లు ఇవ్వలేదు. దీంతో వారసులు పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఖచ్చితంగా తమ వారసులను బరిలో నెలపాలని సీనియర్లు ఇప్పటినుంచే పట్టుబడుతున్నారు. తమ పిల్లలను నియోజకవర్గాల్లోకి దింపేశారు కూడా. ఇలాంటి వారిలో ఉమ్మడి విశాఖపట్నంలోని నర్సీపట్నం నియోజకవర్గం నుంచి చింతకాయల విజయ్ దూకుడుగా ఉన్నారు. ఈయన పార్టీలో సీనియర్ యువనేతగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలోనూ దీనికి ముందు కూడా ఆయన యాక్టివ్గా పార్టీ కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన తండ్రి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. పైగా లోకేష్ టీం లో ఉన్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. దీంతో ఖచ్చితంగా విజయ్‌కు టికెట్ లభించటం ఖాయమని అంటున్నారు. ఇక స్థానికంగా ఉన్న రాజకీయాలను గమనిస్తే చింతకాయల విజయ్ కు యువత ఫాలోయింగ్ ఎక్కువగానే ఉంది. ప్రజల్లోనూ అయ్యన్నపాత్రుడుకు ఉన్న సానుభూతి.. వారికి ఉన్న రాజకీయ వర్గం విజయ్‌కు అనుకూలంగానే మారే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఆయన విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు. . జూనియర్ ఫ్యాన్స్ కి కొత్త హుషార్ ాూఎజవతీఅంవఎవత్ ఇక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఈ దఫా తమ్మినేని చిరంజీవి కచ్చితంగా పోటీ చేస్తారని ఆయన తండ్రి అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘంటాపదంగా చెబుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే చిరంజీవి నాగ్‌కు టిక్కెట్టు ఇవ్వాలని సీతారాం పట్టుబట్టారు. కానీ.. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోవడంతో జగన్ ఈ విషయాన్ని పక్కనపెట్టి సీతారామ్‌కే టికెట్ కేటాయించారు. కానీ ఇప్పుడు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున వచ్చే ఎన్నికల్లో చిరంజీవి నాగ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని సీతారాం తేల్చేశారు. దీనిపై వైసీపీ అధినేత జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినప్పటికీ టికెట్ ఖాయమనే చర్చ నడుస్తోంది..విజయ్ దిద్దుబాట్లు ఇక చిరంజీవి రాజకీయాలను చూసుకుంటే గత రెండు ఎన్నికల్లో కూడా తండ్రి తరపున ఆయన ప్రచారం చేశారు. యువతను ఆకట్టుకునే లాగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి రంగంలో అనుభవం ఉన్న చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం. తరచుగా సోషల్ మీడియాలో ఆయన అనేక పోస్టులు పెడుతూ ఉంటారు. యూట్యూబ్ లో చానల్స్ కూడా నడుపుతారు. దీంతో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉందని చెబుతారు. ఇది వచ్చే ఎన్నికల్లో చిరంజీవికి కలిసివచ్చే అంశం అని అంటున్నారు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన మరో యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ 2014లో వైసిపి తరపున అరకు నుంచి పోటీ చేసిన కిడారి సర్వేశ్వరరావు తర్వాత కాలంలో టిడిపిలోకి వచ్చారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని కూడా చర్చ నడిచింది. ఇంతలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సర్వేశ్వరరావు మృతి చెందారు. అనంతరం ఆయన వారసుడిగా కిడారి శ్రావణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. నిజానికి అప్పటికి అటు అసెంబ్లీకి కానీ ఇటు శాసన మండలికి కానీ శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించడం లేదు. అయినప్పటికీ ఆరు మాసాల పాటు ఆయన మంత్రిగా పనిచేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో అదే అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయనకు టిడిపి టికెట్ ఇచ్చింది. కానీ వైసీపీ హవాతో పాటు జగన్ పాదయాత్ర కారణంగా శ్రావణ్ కుమార్ పరాజయం పాలయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకు డిపాజిట్ దక్కలేదని కూడా ప్రచారంలో ఉంది. గత ఎన్నికల విషయానికి వచ్చేసరికి అసలు పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు. అంతర్గతంగా చేయించిన సర్వేలు పార్టీ సీనియర్ నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు గత ఎన్నికల్లో ఈ టికెట్ను మిత్రపక్షమైన బిజెపికి కేటాయించారు. ఇక వచ్చే ఎన్నికల నాటికైనా కిడారి శ్రావణ్‌కు టికెట్ దక్కుతుందా లేదా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే ఆయన తన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో యువతను ఆకర్షించే దిశగా కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి టికెట్ విషయంలో పార్టీ నుంచి ఇంకా ఎటువంటి హామీ లభించలేదు. ఆయన చేసే పనితీరు, పార్టీలో వ్యవహరించే విధానాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలా వ్యవహరిస్తారు అనే అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక టిడిపి నేతలు చెబుతున్నారు. సో ఇలా కొంతమంది యువ నాయకులు ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది చూడాలి.